teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 393 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 6 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ప్రధాని పదవికి మోదీ రాజీనామా

### 17వ లోక్ సభను రద్దు చేస్తూ కేబినెట్ తీర్మాణం

### రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూ ఢిల్లీ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేశారు. అంతేగాకుండా 17వ లోక్ సభను రద్దు చేస్తూ కేబినెట్ తీర్మానాన్ని రాష్ట్రపతికి అందజేశారు. మోదీ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే ఆమోదించారు. అయితే అపద్ధర్మ ప్రధానిగా

మిగతా 2 లో




## కవి అందెశ్రీని సన్మానించిన సీఎస్ శాంతి కుమారి

### శాంతి కుమారికి పలు పుస్తకాలను అందజేసిన అందెశ్రీ

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రముఖ కవి అందెశ్రీని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సన్మానించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ శాంతికుమారిని ప్రముఖ

మిగతా 2 లో




# పట్టు వదిలిన కూటమి

### ప్రతిపక్షంలోనే కొనసాగుటకు ఇండియా కూటమి తీర్మానం

మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి భేటీ

మిత్రపక్షాలతో సుధీర్ఘ చర్చలు

ఏకతాటిపై పోరాటం చేస్తామని పేర్కొన్న ఖర్గే



న్యూ ఢిల్లీ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి గట్టి పోటీ ఇచ్చింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకింద్రులు చేస్తూ 199 సీట్లు సాధించింది. 400 సీట్లకు పైనే అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే మెజారిటీకే పరిమితం అయింది. అయితే ఎన్డీయే, ఇండియా కూటమి మధ్య సీట్ల వ్యత్యాసం ఎక్కువగా లేకపోవడంతో ఇరు కూటమిలు ప్రభుత్వ ఏర్పాటుపై

మిగతా 2 లో

## హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే రాజధాని




ఆస్తులు నీటి పంపకాలపై ఏపీతో చర్చలు జరుపుతాం

మోడీ గ్యారంటీకి వారంటీ తీరిపోయిందని విమర్శలు

రేవంత్ రెడ్డి నివాసంలో మీడియాతో వెల్లడి

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు మాత్రమే రాజధాని అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఆస్తులు నీటి పంపకాలపై ఏపీ ప్రభుత్వంతో మాట్లాడి చర్చించి పరిష్కరించు కుంటామని అన్నారు. మోడీ గ్యారంటీకి వారంటీ తీరిపోయిందని

మిగతా 2 లో



## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు

అదే రోజు కొత్త విగ్రహా ఆవిష్కరణ

ఉత్సవాలకు సోనియాని ఆహ్వానిస్తాం

మీడియా చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వాఖ్యలు

.. వివరాలు 2లో

## రోజురోజుకు పెరిగిపోతున్న ఇంటర్ బోర్డు దౌష్టికం

ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆరోపనలు

అధ్యాపకుల పాలిట శాపంగా మారుతున్న అధికారుల నిర్ణయాలు

తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించిన మధుసూదన్ రెడ్డి




.. వివరాలు 2లో




## హైకోర్టులో గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదాపై పిటిషన్ దాఖలు

### గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదాపై నిర్ణయం తీసుకోలేం : హైకోర్టు

### టీజీపీఎస్సీదే తుది నిర్ణయం అంటూ ముగించిన విచారణ

తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 9న జరుగనుంది. గ్రూప్-1 పరీక్ష వాయిదా వేయడానికి హైకోర్టు నిరాకరించింది. పరీక్ష నిర్వహణకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని, ఈ సమయంలో పరీక్ష వాయిదాపై నిర్ణయం తీసుకోలేమని కోర్టు చెప్పింది.

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): పిటిషనర్లు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి, దీనిపై టీజీపీఎస్సీ తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను ముగించింది. జూన్ 9న ఇంటెలిజెన్స్ బ్యూరోలో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-1, ఎగ్జిక్యూటివ్ పోస్టులకు స్క్రీనింగ్ టెస్టులు ఉన్నాయి. అదే రోజు ఉన్న గ్రూప్-1 ప్రిలిమ్స్

మిగతా 2 లో

## అధికారికంగా ప్రకటించబడ్డ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు

### అన్ని స్థానాల ఫలితాలను వెల్లడించిన ఎన్నికల సంఘం

### ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు

న్యూ ఢిల్లీ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికల 2024 ఫలితాలు బుధవారం ఉదయంలో అధికారికంగా ప్రకటించబడ్డాయి. ఎన్నికల సంఘం అన్ని స్థానాల ఫలితాలను వెల్లడించింది. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి వరుసగా మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దేశంలోని మొత్తం 543 స్థానాలకు గాను 240 స్థానాల్లో బీజేపీ గెలుపొందగా, కాంగ్రెస్ 99 స్థానాలను కైవసం చేసుకుని

మిగతా 2 లో




## జడ్జీల ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారం తీవ్రంగా పరిగణించాలి


### కౌంటర్ పిటిషన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

### ముమ్మాటికీ వ్యక్తిగత గోప్యతలోకి చొరబాటే: హైకోర్టు

### వ్యవహారంపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులు, హైకోర్టు జడ్జీల ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారం తీవ్రంగా పరిగణించాలని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇది ముమ్మాటికీ వ్యక్తిగత గోప్యతలోకి చొరబాటేనని మండిపడింది. సమగ్ర వివరాలతో కౌంటర్ పిటిషన్ దాఖలు

మిగతా 2 లో





ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా

## బీజేపీ పనిచేస్తుంది

### బీజేపీ పార్టీ ఎంపీ విజేత కిషన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భారీ గెలుపు తర్వాత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సికింద్రాబాద్ ఎంపీ విజేత కిషన్ రెడ్డి పార్టీ ప్రధాన ఆఫీస్ లో మీడియాతో

మిగతా 2 లో

## మేడిగడ్డ బ్యారేజ్‌ని పర్యవేక్షించిన నిపుణుల బృందం

### భౌతిక, మృత్తిక, భూ సాంకేతిక పరీక్షలు నిర్వహించిన బృందం

### మెటీరియల్, మట్టి నమునాలను సేకరించిన సీఎస్ఎంఆర్ఎస్

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 05 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌ని సెంట్రల్ సాయిల్ మెటిరియర్ రీసెర్చ్ నిపుణుల బృందం బుధవారం పర్యవేక్షించింది. సాంకేతిక నిపుణులు బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి భూ భౌతిక,

మిగతా 2 లో





## మావోయిస్టుల కుట్రను భగ్నం చేసిన ములుగు జిల్లా పోలీసులు

మందు పాతరను నిర్వీర్యం చేసిన పోలీసులు

నిషేధిత మావోయిస్టులు అమర్చిన మందుపాతరలే లక్ష్యంగా సోదాలు

ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్): వోయిస్టుల కుట్రను భగ్నం చేశారు ములుగు జిల్లా పోలీసులు. మందు పాతరను ములుగు జిల్లా పోలీస్ నిర్వీర్యం చేశారు. సాధారణ ప్రజలు తిరిగే

మిగతా 2 లో

## హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే రాజధాని

మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. ఆయన కాలం చెల్లిపోయిందని, మోడీ చరిష్మాతో ఎన్నికలకు వెళ్లిన ఎన్డీయే కూటమికి ప్రజలు బుద్ధి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలు తిరస్కరించిన మోడీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనకు విలువలు ఉంటే ప్రధాని పదవి నుండి హుందాగా తప్పుకోవాలన్నారు. ఇవాల్టి నుంచి మరో రెండు గంటలు అదనంగా పని చేస్తామని, రాష్ట్రంలో ఏ సీటు గెలిచినా, ఏ సీటు ఓడినా తనదే బాధ్యత అని రేజస్త్రన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం పెరిగిందని, తమ రెఫరెండంకు ప్రజలు మద్దతు తెలిపారన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం పోరాడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యకర్తలు తమ గౌరవాన్ని నిలబెట్టారన్నారు.

## కవి అందెశ్రీని సన్మానించిన సీఎస్ శాంతి కుమారి

మొదటి పేజీ తరువాయి

కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డా. అందెశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎస్, అందెశ్రీకి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. తర్వాత సీఎస్ కార్యాలయంలో కాసేపు అందెశ్రీతో మాట్లాడారు. ఈ సందర్భంగా అందెశ్రీ రచించిన పలు పుస్తకాలను సీఎస్ శాంతి కుమారికి అందజేశారు. కాగా తెలంగాణ ఉద్యమకారుడైన కవి అందెశ్రీ ఉద్యమ సమయంలో రాసిన గీతంలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసి జూన్ 2న జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆవిష్కరించింది.

## హైకోర్టులో గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదాపై పిటిషన్ దాఖలు

మొదటి పేజీ తరువాయి

ఎగ్జామ్స్ వాయిదావేయాలంటూ ఎం.గణేశ్, భూక్యా భరత్‌లు జూన్ 1న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జూన్ 4న జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు. తెలంగాణలో కేవలం 2 ఇంటెలిజెన్స్ పోస్టులకు 700 మంది అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, అదే గ్రూప్-1 పోస్టులకు 4 లక్షలకు పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కేవలం కొంత మంది ప్రయోజనాల కోసం లక్షల మంది భవిష్యత్తును పణంగా పెట్టడం సరికాదన్నారు. కమిషన్ న్యాయవాది వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు. పరీక్ష వాయిదా వేయడానికి నిరాకరిస్తూ దీనిపై కమిషన్ తుది నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే హాల్ టికెట్లు కూడా అభ్యర్థులు తీసుకున్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బీజేపీ పనిచేస్తుంది

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. తాజాగా లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపికి 8 సీట్లు ప్రజలు కట్టబెట్టారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా స్వతహాగా పోటీ చేసి తాము ఇన్ని సీట్లు గెలవలేదన్నారు. 8 సీట్లలో బిజెపిని గెలిపించి తెలంగాణ ప్రజలు మోడీని, బిజెపిని ఆశీర్వదించారని చెప్పారు. భారతీయ జనతా పార్టీ గెలవని స్థానాల్లో కూడా గణనీయమైన ఓట్లను సాధించిందన్నారు కిషన్ రెడ్డి. రాజ్యాంగాన్ని మారుస్తారు రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ విష ప్రచారం చేసినప్పటికీ తెలంగాణ ప్రజలు వాటిని నమ్మలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలాగే కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలు నిరాశ నిస్పృహతో ఉన్నారనీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అంకితభావంతో, నమ్మకంతో భారతీయత పార్టీ పనిచేస్తుందని చెప్పారు. పదేళ్లపాటు అహంకార పాలన చేసిన టిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందనీ బీఆర్ఎస్ కంచుకోటలా చెప్పుకునే మెదక్ స్థానంలో కూడా భారతీయ జనతా పార్టీ గెలిచిందన్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్‌ని పర్యవేక్షించిన నిపుణుల బృందం

మొదటి పేజీ తరువాయి

మృత్తిక, భూ సాంకేతిక పరీక్షలు నిర్వహించి పరీక్షించారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో ఉపయోగించిన మెటీరియల్, అక్కడి మట్టి నమూనాలను సీఎస్ఎంఆర్ఎస్ బృందం సేకరించింది. బ్యారేజ్ కుంగిన 12, 13 పియర్ల దగ్గర 25 ఫీట్ల మేరకు తవ్వి చేసి పరీక్షలు చేస్తున్నారు. పిల్లర్లు కుంగిపోవడానికి గల కారణాలు ఏంటి అని టెస్టులు చేస్తున్నారు. మేడిగడ్డ నిర్మాణానికి ఉపమోగించిన కాంక్రీట్ ను కూడా టెస్ట్ చేస్తున్నారు.

## ఎన్నికల కోడ్ ముగియగానే ట్రాన్స్ఫర్స్ యోచనలో ప్రభుత్వం

### ఒక్కోశాఖలో బదిలీల ప్రక్రియ మొదలుకానున్నట్లు సమాచారం

### కోరుకున్న చోటుకు వెళ్లేందుకు కొందరి ప్రయత్నాలు



తెలంగాణ బ్యూరో, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ ముగుస్తున్న నేపథ్యంలో ఆఫీసర్ల ట్రాన్స్ఫర్లకు రంగం సిద్ధమవుతోంది. ఎన్నికలు పూర్తి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడగా ఈ నెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఆ తర్వాత ఒక్కోశాఖ పరిధిలో బదిలీల ప్రక్రియ మొదలు కానుంది. ఈ క్రమంలో జిల్లాల్లో అన్ని శాఖల పరిధిలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం తప్పనిసరిగా మారింది. ఇప్పటికే చాలా మంది అధికారులు బదిలీల కోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం. అయితే తాము కోరుకున్న చోటుకు వెళ్లేందుకు కొందరు ఇప్పటికే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అంతేగాక ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాలకు వెళ్ళిన వారంతా తిరిగి వచ్చేందుకు పెద్ద ఎత్తున పైరవీలు మొదలు పెట్టినట్లు సమాచారం. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారంతా దాదాపు బదిలీలపైనే వచ్చిన వారే ఉండగా ఈ క్రమంలో సొంత జిల్లాలకు తిరిగి వెళ్ళేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నారు. ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన రెవెన్యూ శాఖలో పూర్తిగా బదిలీలు జరిగే అవకాశం ఉంది. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు (ఏఆర్వో), రిటర్నింగ్ ఆఫీసర్లు (ఆర్వో)గా ఉన్నారు. డీటీ, తహసీల్దార్, ఆర్డీవో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆపై ఆఫీసర్లకు స్థాన చలనం కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏండ్ల తరబడి హెల్త్ డిపార్ట్మెంట్ లలో బదిలీలు లేకపోవడంతో ఎక్కువగా ఈ డిపార్ట్ మెంట్ లోనే ట్రాన్స్ఫర్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాదాపు అరేండ్లు గా వైద్యాధికారులు పని చేస్తుండగా, వీరితో పాటు ఎండ్లుగా రెగ్యులర్, కాంట్రాక్ట్, ఉద్యోగులు సైతం తిష్ట వేసి కూర్చున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిప్యుటేషన్లు రద్దు చేసిన జిల్లాలో మాత్రం సక్రమంగా చేయలేదు. లేని ఎమార్జెన్సీ సృష్టించి కొందరు డిప్యుటేషన్ నుండి మినహాయింపు పొందారని సొంత శాఖ నుండే విమర్శలు ఉన్నాయి.తాము కోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేయించుకోవడం కోసం అధికారులు రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తునట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# పట్టు వదిలిన కూటమి

మొదటి పేజీ తరువాయి



ఇప్పటికే చర్చలు ప్రారంభించాయి. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో బుధవారం ఇండియా కూటమి సమావేశం జరిగింది. ఇండియా కూటమి సమావేశంకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, శరద్ పవార్, మమతా బెనర్జీ, ఎంకె స్టాలిన్, చంపయి సొరేన్, ఉద్ధవ్ ఠాక్రే, అఖిలేశ్ యాదవ్, సీతారాం ఏచూరి, డి రాజా తదితర నేతలు హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 272 స్థానాలు బీజేపీకి సొంతంగా రాని నేపథ్యంలో ఇండియా కూటమి సమావేశంకు ప్రాధాన్యత సంతరించుకుంది.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి భేటీ ముగిసింది. మిత్రపక్షాలతో కలిసి సుధీర్ఘ చర్చలు జరిపిన అనంతరం ప్రతిపక్షంలోనే కొనసాగాలని ఇండియా కూటమి తీర్మానం చేసుకుంది. బీజేపీ, మోదీకి వ్యతిరేకంగా ఇండియా భాగస్వామ్యం ఏకతాటిపై పోరాటం చేస్తాయని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షానికి మద్దతిచ్చిన దేశ ప్రజలందరికీ కూటమి తరఫున ధన్యవాదాలు తెలిపారు. లోక్‌సభ ఫలితాల అనంతరం ఢిల్లీలో ఇండియా కూటమి సమావేశమైన సంగతి తెలిసిందే. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో విపక్ష నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక, తమిళనాడు సీఎం స్టాలిన్, జారండ్ సీఎం చంపై సొరెన్ అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, ఆప్ నేత సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా, డీ రాజా, ఏచూరి హాజరయ్యారు. ఇండియా కూటమి సంయుక్త ప్రకటన ఇండియా కూటమిలోకి కొత్త పార్టీలను ఆహ్వానిస్తున్నాం. ఈ ఎన్నికల ఫలితాలు మోదీకి వ్యతిరేకంగా వచ్చాయి. నైతికంగా ప్రధాని ఓడిపోయారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల్లో కూటమి ఐక్యంగా పోరాడింది. రాజ్యాంగ విలువలను కాపాడాలనుకునే ఏ పార్టీ అయినా కూటమిలోకి రావొచ్చు. ఈ ఫలితాలు తనకు వ్యతిరేకంగా వచ్చినప్పటికీ.. మోదీ ప్రజల అభీష్టాన్ని మార్చాలని చూస్తున్నారు.

**ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

ప్రతిపక్ష నేతలంతా కలిసి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. బీజేపీ సొంతంగా మ్యాజిక్ ఫిగర్(272) దాటకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన కసరత్తు లేదా ప్రతిపక్ష హోదా కొనసాగింపు వంటి వివిధ అంశాలపై లోతుగా చస్త్రర్చించారు. చివరికి ప్రతిపక్షంలోనే కొనసాగాలని ఇండియా కూటమి నిర్ణయించింది. కాగా జూన్ 4న వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమికి 291, ఇండియా కూటమికి 232 స్థానాలు దక్కాయి. బీజేపీ స్వతహాగా 240 సీట్లు గెలుచుకుంది. అయితే ఏ పార్టీకి మెజారిటీ స్థానాలు రాకపోవడంతో ప్రధాని మోదీ ఎన్డీయే మిత్ర పక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రధాని పదవికి రాజీనామా చేసి రాష్ట్రపతికి సమర్పించారు. జేడీయూ, టీడీపీ వంటి మిత్ర పక్షాలతో కలిసి జూన్ 8న మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## అధికారికంగా ప్రకటించబడ్డ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు

మొదటి పేజీ తరువాయి

రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. బిజెపి నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) 294 సీట్లు గెలుచుకోగా, ప్రతిపక్ష ఇండి కూటమికి 231 సీట్లు వచ్చాయి. ఎన్నికల సంఘం తన చివరి ఫలితాన్ని మహారాష్ట్రలోని బీడ్ నియోజకవర్గానిది వెల్లడించింది. ఇక్కడ ఎన్సీపీ చీలిక(శరద్ పవార్ వర్గం) కు చెందిన అభ్యర్థి బజరంగ్ మోహార్ సోన్వానే, బీజేపీకి చెందిన పంకజా ముండేపై 6, 553 ఓట్ల తేడాతో విజయం సాధించారు. లోక్‌సభలో 543 మంది సభ్యులు ఉండగా, బీజేపీ సూరత్ అభ్యర్థి ముఖేష్ దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత 542 స్థానాలకు కౌంటింగ్ నిర్వహించారు. ఎన్డీఏ తన పరిపాలనకు దీనిని రెఫరెండంగా భావించింది. అయితే ఉత్తరాదిలో తనకు పట్టున్న మూడు రాష్ట్రాల్లో బీజేపీ గత సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే భారీగా సీట్లు నష్టపోయింది. అయినప్పటికీ మిగిలిన రాష్ట్రాలలో సత్తాచాటి మెజారిటీ మార్క్ ను చేరుకుంది. మోదీ పేరు మీద పోటీ చేసిన అభ్యర్థులు 240 స్థానాల్లో గెలుపొందారు, 272 మెజారిటీ మార్కుకు 30 సీట్ల దూరంలో ఆగిపోయారు. 2019 తో పోల్చుకుంటే 60కి పైగా సీట్లలో కోతపడింది. ఎన్డీఏ ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదలుచుకుంటే దాని మిత్రపక్షాల మద్దతు అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో 16, బీహార్‌లో వరుసగా 12 స్థానాలు గెలుచుకున్న కీలక మిత్రపక్షాలు తెలుగుదేశం పార్టీ (టిడిపి), జేడీయూ ఇతర కూటమి భాగస్వామ్య పక్షాల మద్దతుతో ఎన్‌డిఎ మెజారిటీ మార్కును దాటింది. ప్రతిపక్ష ఇండి కూటమిలో భాగమైన కాంగ్రెస్, 2019లో గెలిచిన 52 సీట్లతో పోలిస్తే మరో 47కి పైగా సీట్లను తన ఖాతాలో అదనంగా చేర్చుకుంది. దాంతో కాంగ్రెస్ పార్టీ ఓవరాల్ గా 99 సీట్లు గెలుచుకుంది, రాజస్థాన్ హర్యానాలో బిజెపి సీట్లను కాంగ్రెస్ తన ఖాతాకి బదిలీ చేసుకుంది. రాహుల్ గాంధీ వయనాడ్, రాయ్ బరేలీలో రెండు చోట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ 37 స్థానాలతో ఇండి కూటమి నైతిక స్థైర్యాన్ని పెంచగా, ప్రతిపక్ష కూటమిలోని మరో కీలక సభ్యుడైన తృణమూల్ కాంగ్రెస్ పశ్చిమ బెంగాల్‌లో 29 సీట్లు గెలుచుకుంది. 2019లో టీఎంసీ 22 సీట్లకు గెలుచుకుంది. బీజేపీ గత సార్వత్రిక ఎన్నికల్లో బెంగాల్ నుంచి 18 సీట్లను పొందగా, తాజాగా జరిగిన ఎన్నికల్లో 12 సీట్లకే పరిమితమైంది. ఎగ్జిట్ పోల్స్ అన్ని బీజేపీ ఘన విజయం సాధిస్తాయని అంచనా వేసినప్పటికీ అవేవీ నిజం కాలేదు. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికల్లో 64 కోట్ల ఓట్లు ఓట్లు లెక్కించబడ్డాయి.

**లోక్‌సభ ఎన్నికల ఫలితాలు 2024: పార్టీల వారీగా సీట్లు**

- భారతీయ జనతా పార్టీ (బిజెపి) - 240
- కాంగ్రెస్ - 99
- సమాజ్ వాదీ పార్టీ- 37
- తృణమూల్ కాంగ్రెస్ - 29
- ద్రవిడ మున్నేట్ర కజగం - 22
- తెలుగుదేశం పార్టీ (టీడీపీ) - 16
- జనతాదళ్ (యునైటెడ్) (జెడియు) - 12
- శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే) - 9
- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ - శరద్చంద్ర పవార్ - 8
- శివసేన - 7
- లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) - 5
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - 4
- రాష్ట్రీయ జనతాదళ్ - 4
- కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) - 4
- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ - 3
- ఆమ్ ఆద్మీ పార్టీ - 3
- జార￿ండ్ ముక్తి మోర్చా - 3
- జనసేన పార్టీ - 2
- కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) (లిబరేషన్) - 2
- జనతాదళ్ (సెక్యులర్) - 2
- విడుతలై చిరుతైగల్ కట్చి - 2
- కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియ - 2
- రాష్ట్రీయ లోక్ దళ్ - 2
- జమ్మూ %఺% కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ - 2
- యునైటెడ్ పీపుల్స్ పార్టీ, లిబరల్ - 1
- అసోం గణ పరిషత్ - 1
- హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) - 1
- కేరళ కాంగ్రెస్ - 1
- రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ - 1
- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ - 1
- వాయిస్ ఆఫ్ పీపుల్ పార్టీ - 1
- జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ - 1
- శిరోమణి అకాలీదళ్ - 1
- రాష్ట్రీయ లోక్తాంత్రిక్ పార్టీ (%=ూ) - 1
- భారత్ ఆదివాసీ పార్టీ - 1
- సిక్కిం క్రాంతికారి మోర్చా - 1
- మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం - 1
- ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) - 1
- అప్నా దళ్ (సోనీలాల్) - 1
- ఆజ్సు పార్టీ - 1
- ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ - 1
- స్వతంత్రులు - 7

మొత్తం - 543 సీట్లు

## పెద్దమ్మ బోనాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



వరంగల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, జల్లి గ్రామంలో జరుపుతున్న ముదిరాజ్ ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాల దశాబ్ది వేడుకల పండగకి మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర) వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ పెద్దమ్మ బోనాలను రాష్ట్రంలో ఒకే రోజున ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలనీ, అలాగే ఈ పెద్దమ్మ బోనాల పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు జరపడానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. అనంతరం పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకుని ముదిరాజ్ లను రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా దీవెనల ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనిషి కాట కుమారస్వామి, గ్రామ మత్స్య శాఖ అద్యక్షులు యాట సుధాకర్, చెట్ట బోయిన శ్రీను, మెపా రాష్ట్ర నాయకులు చెట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, దొంతర బోయిన నాగేష్, రొడ్డ కుమారస్వామి, భాష బోయిన రాజు, దొంతర బోయిన అశోక్, బొల్ల రాంబాబు, బోనగిరి శరత్,వాకిటి ప్రదీప్ ముదిరాజ్ లతో పాటు కుల పెద్దలు, ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న నిర్వహించనున్న తెలంగాణ తల్లి ఉత్సవాలు

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తొలి ప్రకటన వెలువడిన డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం మీడియాతో జరిగిన చిట్ చాట్ లో తెలిపారు. సచివాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఉత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున సచివాలయం ఆవరణలో కొత్త విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. ఈ సారి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానించనున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహించనున్నామని సీఎం వెల్లడించారు. కేసీఆర్ చెప్పినట్టుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ బయట కాదు సెక్రటేరియట్ లోపలనే ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ గతంలో చెప్పిన విషయం తెలిసిందే. కొత్త తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించేందుకు బాధ్యతలు అప్పగించామని గతంలోనే చెప్పారు.

2009లో డిసెంబర్ 9నే తొలి ప్రకటన తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటాన్ని చూసి చలించిన యూపీఏ ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అప్పటి హోం మంత్రి చిదంబరం ఈ ప్రకటన చేశారు. సోనియా గాంధీ బర్త్ డే రోజున తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ఒక రూపం వచ్చింది. ఆ తర్వాత సీమాంధ్ర నుంచి వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో ఆ ప్రకటన కార్యరూపం దాల్చలేదు. తర్వాత 2014లో సోనియా గాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఆ రోజున తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ లో ఆవిష్కరించడంతోపాటు, రాషష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం సంకల్పించారు.

## ప్రధాని పదవికి మోదీ రాజీనామా

మొదటి పేజీ తరువాయి

కొనసాగాలని రాష్ట్రపతి కోరారు. మరో వైపు జూన్ 5న సాయంత్రం ఎన్డీయే నేతల కీలక సమావేశం ఉంది. ఇప్పటికే ఎన్డీయే నేతలు, చంద్రబాబు,పవన్ కళ్యాణ్, నితీశ్ కుమార్, తేజస్వి యాదవ్ ఢిల్లీ వెళ్లనున్నారు. సాయంత్రం జరిగే ఎన్డీయే సమావేశంలో పాల్గొననున్నారు. జూన్ 4న భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రకటించిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 293 సీట్లతో మెజారిటీ సాధించింది. దీంతో మూడోసారి ఎన్డీఏ కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో జూన్ 7న పార్లమెంటరీ పక్షనేతను ఎన్నుకోనున్నారు ఎన్డీయే నేతలు. జూన్ 8న మూడోసారి మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. లోక్ సభ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమికి 234 సీట్లు వచ్చాయి. ఫలితాలపై ఇండియా కూటమి నేతలు కూడా బుధవారం సాయంత్రం 6 గంటలకు ఢిల్లీలో సమావేశం కానున్నారు.

## జడ్జీల ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారం తీవ్రంగా పరిగణించాలి

మొదటి పేజీ తరువాయి

చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఎస్‌బీఐ అదనపు ఎస్పీ (సస్పెండెడ్) భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులు, ప్రైవేటు వ్యక్తులతో పాటు హైకోర్టు జడ్జీల ఫోన్లను ట్యాప్ చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిన కథనాలను హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. దీనిపై మంగళవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌తో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, నిఘా విభాగం అదనపు డీజీపీ తదితరులకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నదని తెలిపారు. ఈ దశలో సీనియర్ న్యాయవాది రామకృష్ణారెడ్డి జోక్యం చేసుకుని ఇది రాష్ట్ర పరిధిలోని అంశం కాదని, టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందన్నారు. పీయూసీఎల్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏర్పాటైన కమిటీ దృష్టికి ఈ అంశం వెళ్లాల్సి ఉందన్నారు. దీనిపై ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ఈ దశలో ఎలాంటి సూచనలు అవసరం లేదని తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాక కోర్టుకు సహకరించవచ్చని పేర్కొన్నది. సుమోటో తీసుకున్న అంశంపై ఒకే రోజులో ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది.

## మావోయిస్టుల కుట్రను భగ్నం చేసిన ములుగు జిల్లా పోలీసులు

కాలి బాటలో పెట్టిన మందుపాతరను కనిపెట్టి నిర్వీర్యం చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. మావోయిస్టుల కారణంగా ఎటువంటి ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించడమే లక్ష్యంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెలిమెల గ్రామ సమీపంలో ప్రజలు తిరిగే కాలి బాటల వెంబడి మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించారు. వాటిని సురక్షితంగా నిర్వీర్యం చేశారు. పౌరహక్కులసంఘాలు ములుగు జిల్లా వాజేడు మండలం కొంగల అటవి ప్రాంతంలో వంట చెరుకు కోసం వెళ్ళి మందుపాతర పేలి ఒక అమాయక వ్యక్తి మరణించిన సంఘటన స్థలాన్ని పౌరహక్కుల సంఘాలు సందర్శించి ఇటువంటి సంఘటనని తీవ్రంగా ఖండించాలని మావోయిస్టులకు ప్రజలు ఎవరు సహకరిచవద్దని , వారికి సంబదించిన సమాచారం పోలీసులకు అందజేయాలని కోరడం జరిగింది.

## రోజురోజుకు పెరిగిపోతున్న ఇంటర్ బోర్డు దౌష్టికం

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ఇంటర్ బోర్డు అధికారుల దౌష్టికం రోజురోజుకు పెరిగిపోతుంది అని ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ పి. మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. ఇంటర్ విద్య మండలిలో తిష్ట వేసిన అధికారుల యొక్క నిర్ణయాలు ఇంటర్ అధ్యాపకుల పాలిట శాపంగా మారుతున్నాయన్నారు. ఇక, ఇంటర్ బోర్డులో అడ్వాన్స్ సప్లిమెంటరీ స్పాట్ వాల్యూషన్ కి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసే క్రమంలో ఇచ్చినటువంటి నియామక పత్రాల్లో గెస్ట్ అధ్యాపకులను తొలగించాలని ఆదేశించారని పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి బోర్డులో ఉన్నటువంటి నియమాల నిబంధనల పట్ల ఆరు నెలలైనా ఇంకా ఏబీసీడీలు కూడా నేర్చుకోలేదనే విషయం నాకు అర్థమవుతుంది అంటూ మధుసూదన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తాజాగా ప్రభుత్వం నుంచి పునర్ నియామక ఉత్తర్వులు రాలేదు కాబట్టి 1654 మంది అతిథి అధ్యాపకులను మూల్యాంకన కేంద్రాల్లో అడుగుపెట్టనీయొద్దని ఇంటర్ బోర్డు కార్యదర్శి హుకుం జారీ చేయడమే కాకుండా వారి నియామక పత్రాలను రద్దు పరిచారని ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ పి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో సుమారు 800 నుంచి 1000 ప్రైవేటు కళాశాలలకు ఇంకా అనుబంధ కాలేజీలకు గుర్తింపు ఇవ్వలేదు. అనుబంధ గుర్తింపు ఇచ్చే అధికారం కూడా ప్రస్తుతం మీకు లేదు శృతి ఓజా ప్రభుత్వం మినహింపు ఉత్తర్వులు ఇస్తే తప్ప మీరు ఏమి చేయలేరని ఆయన చెప్పుకొచ్చారు. ఇంటర్ బోర్డులో కార్యదర్శిగా శృతి ఓజా విధులు నిర్వహించేటటువంటి సామర్థ్యం కానీ, తెలివితేటలు గానీ మీకు ఉన్నట్లుగా కనిపించడం లేదు ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ పి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి తక్షణం ఇంటర్ విద్య మండలి సెక్రెటరీని తప్పించి ఏదైనా ఒక విభాగానికి బదిలీ చేసి ఇంటర్ బోర్డును కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అతిథి అధ్యాపకుల పైన నవీన్ మిట్టల్ హయాంలో కొనసాగిన అక్కస్సు ఇంకా కూడా కొనసాగడం విచారకరం గెస్ట్ అధ్యాపకులపై ఇలాంటి వివక్షను కొనసాగించే ప్రయత్నం చేస్తున్న ఇంటర్ బోర్డు అధికారులకు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## మిషన్ ఇంపాజిబుల్ గా 400 పార్

భారతీయ జనతా పార్టీ చార్ సౌ పార్ నినాదం మిషన్ ఇంపాజిబుల్‌గా మారిపోయింది. లోక్‌సభలో సంపూర్ణ మెజార్టీ సాధిస్తామని ఎంతో ధీమాగా ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ ఇప్పుడు సొంతంగా మెజార్టీ సాధించడం గగనంగా మారింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. 400 సీట్లు సాధించాలన్న లక్ష్యంలో ఈ ఎన్నికల బరిలో దిగిన బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ఆశించిన సీట్లు సాధించలేకపోయింది. 2019లో 303 సీట్లు సాధించిన బీజేపీ ఈసారి భారీగా సీట్లు కోల్పోయింది. కనీసం గత ఎన్నికల సీట్లు కూడా సాధించలేదు. దేశంలో ఆదివాసీలు, దళితుల జనాభా ఎక్కువ. 2014, 2019 ఎన్నికల్లో వీరంతా బీజేపీకి మద్దతుగా నిలిచారు. ఈ ఎన్నికలకు ముందు భాజపా నేత అనంత్ హెగ్డే తమకు 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ప్రకటించారు. ఈ మాటలను విపక్షాలు అందుకున్నాయి. రిజర్వేషన్లను రద్దు చేసేందుకే బీజేపీకి 400 సీట్లు కావాలంటోందని ప్రచారం చేశాయి. ఇది మారుమూల ప్రాంతాల్లోకి దూసుకెళ్లింది. తమ రిజర్వేషన్లను బీజేపీ ఎత్తేస్తుందన్న ఆందోళనతో వ్యతిరేకంగా ఓట్లు వేశారు. కాంగ్రెస్ విమర్శలను ప్రధాని మోదీ తిప్పికొట్టినా.. పార్టీ యంత్రాంగం దీనిని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో విఫలమైంది పదేళ్ల తర్వాత తొలిసారి ప్రభుత్వ ఏర్పాటులో మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థితి కాషాయదళానికి తలెత్తింది. ఎన్నికలు షెడ్యూల్‌కు చాలా కాలం ముందే బీజేపీ చార్ సౌ పార్ నినాదాన్ని బీజేపీ అందుకుంది. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసినందుకు సొంతంగా బీజేపీకి 370 సీట్లు, ఔఅం కూటమి 400 సీట్లు సాధిస్తుందని బీజేపీ అగ్రనేతలు పదేపదే తమ ప్రచారంలో ప్రస్తావించారు. బట్ అది వర్కౌట్ కాలేదు. ఫలితాలు చూస్తుంటే బీజేపీ ఈ ఎన్నికల్లో సొంతంగా మెజార్టీ మార్కు 241కు చేరుకోవడం సాధ్యం కాదనే విషయం తేటతెల్లమైంది. నిరుద్యోగం, ధరల పెరుగదల, అగ్నివీర్ పథకం బీజేపీకి భారంగా మారాయంటున్నారు నిపుణులు. సైన్యంలో అత్యధిక సంఖ్యలో యువకులు చేరే రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో బీజేపీకి సంఖ్యాబలం తగ్గడం అగ్నివీర్ ప్రభావమే అని చెప్పక తప్పదు. బీజేపీ ఆలోచనలకు అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ పెద్ద దెబ్బకొట్టింది. అయోధ్యలో రామమందిరం కట్టక ముందు యూపీలో బీజేపీ ఎంతో ఆదరణ సాధించింది. 2019 ఎన్నికల్లో యూపీలో 80 స్థానాలకు గాను 62 చోట్ల విజయం సాధించింది. కానీ ఈసారి ఆ సంఖ్య సగానికి తగ్గింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ గురించి ప్రతీ సభలోనూ పదే పదే ప్రస్తావించినా యూపీ ఓటర్లు మాత్రం బీజేపీని అంతగా ఆదరించలేదు. ఇద్దరు కుర్రాళ్లు, ఇద్దరు యువరాజులంటూ రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌ను ప్రతీ సభలోనూ ప్రధాని మోదీ విమర్శించడం యూపీ ఓటర్లు అంతగా ఆకట్టుకోలేదని అనుకోవాలి. ఇన్‌ఫ్యాక్ట్ ఆ మాటలు ఆ యువరాజుల వైపు ఆలోచించేలా చేశాయి. అత్యధిక ఎంపీ సీట్లున్న మహారాష్ట్రలోనూ బీజేపీ బలహీనపడింది. ఔఅఖ, శివసేనను చీల్చడం మహారాష్ట్ర ఓటర్లు జీర్ణించుకోలేకపోయారు. మహారాష్ట్ర బీజేపీ కేవలం 12 స్థానాలకే పరిమితమైంది. ఏక్‌నాథ్ షిండే పార్టీ ఆరు స్థానాలు, ఔఅఖని చీల్చి తనదే ఆ పార్టీ అని ప్రకటించుకున్న అజిత్ పవార్ పార్టీ కేవలం ఒక్క స్థానంలో మాత్రమే విజయం సాధించింది. సొంత రాష్ట్రం గుజరాత్‌ను వరుసగా మూడోసారి క్లీన్ స్వీప్ చేయాలనుకున్న మోదీ–షా వ్యూహం ఈ ఎన్నికల్లో విఫలమైంది. పదేళ్ల తర్వాత తొలిసారి గుజరాత్ నుంచి కాంగ్రెస్ తరపున ఒక ఎంపీ లోక్‌సభలో అడుగుపెట్టబోతున్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం గతంలో కేవలం ఒక్క ఓటుతో ఓడిపోయింది. తర్వాత జరిగిన ఎన్నికల్లో దేశ ప్రజలు ఆయనకు పీఠం కట్టబెట్టారు. నేటి బీజేపీ నాయకత్వం ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను చీల్చి ప్రభుత్వాలను కూల్చింది. తమకు అనుకూలంగా ఉన్నవారితో ప్రభుత్వాలు ఏర్పాటు చేసింది. మహారాష్ట్ర రాజకీయాల్లో శివసేన చీలిపోవడం ఏక్నాథ్ శిండే సీఎం కావడంపై నిరసన వ్యక్తమైనా పట్టించుకోలేదు. గతేడాది శరద్ పవార్ పార్టీ సైతం బీజేపీ చీల్చింది. ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోయారు. వీరి అసమ్మతి నిశ్శబ్దంగా ఓట్ల రూపంలో బయటపడింది. దేశంలోని యువత ప్రత్యేకించి హరియాణా, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్.. తదితర రాష్ట్రాల్లో సైనికదళాల్లో చేరుతుంటారు. వారి ఆశలపై నీరుచల్లుతూ కేంద్రం అగ్నివీర్ పథకాన్ని తీసుకొచ్చింది. దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమైనా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. దేశంలో పేదలు ఎక్కువగా ఉన్నారు. అసలు తమకు ఎలాంటి పథకాలు ఉన్నాయో కూడా తెలియని అమాయకులు ఎంతో మంది. వీరికి రేషన్ అందుతోందా లేదా అన్న అంశంపై స్థానికంగా ఉండే భాజపా, మిత్రపక్షాల కార్యకర్తలు దృష్టిపెట్టాల్సి ఉంది. వందేభారత్ తదితర సూపర్‌ఫాస్ట్ రైళ్లను ప్రవేశపెట్టిన ప్రభుత్వం సామాన్యుడి ఆకాంక్షలను పట్టించుకోలేదు. మధ్యతరగతి, ఉన్నత వర్గాలు సమాజంలో తక్కువ ఉంటారు. ఎన్నికల వ్యవస్థలో పాల్గొనేది పేదలే. వారికి అనుకూలంగా సంస్కరణలు ఉండాలి. జీఎస్టీ పన్ను విధానం గందరగోళంగా ఉంది. ప్రభుత్వాలకు పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్నా సామాన్యులు వినియోగించే పలు వస్తువులపై పన్నును తగ్గించకపోవడంతో వారిపై భారం పడింది. దీన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దలు పట్టించుకోలేదు. ఇండియా కూటమిని బీజేపీ ప్రధాన ప్రత్యర్థిగా గుర్తించలేదు. అతివిశ్వాసం ప్రదర్శించింది. మోదీ అమిత్‌షా కాంగ్రెస్‌ను, రాహుల్‌గాంధీని చులకన చేస్తూ, తమ స్థాయికి తగ్గి విమర్శలు చేశారు. 2019 ఎన్నికల తరహాలోనే ఆ కూటమి పోటీలో లేకుండా పోతుందన్న మితివిూరిన విశ్వాసంతో కూటమి చేసే విమర్శలను పట్టించుకోలేప్రస్తుత పరిణామాలు చూస్తుంటే కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారం చేపట్టడం తథ్యంగా కనిపిస్తోంది. అయితే గతంలో ఉన్నంత అట్టహాసం, ఆర్భాటం ఉండకపోవచ్చు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# పర్యావరణ ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత

**– భవిష్యత్ తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదం**

**– వృక్షాన్ని నువ్వు రక్షిస్తే, అది నిన్ను రక్షిస్తుంది**




దేవరకద్ర ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్): విశ్వంలో జీవరాశుల మనుగడకు మూలాధారం అయిన భూమి, గాలి, నీరు, నింగి, నిప్పు, నేల అనే పంచభూతాలను ప్రకృతే ఈ విశ్వానికి అందించింది. పంచ భూతాల నిష్పత్తిలో సమతుల్యత లోపించి మానవ జీవనం అస్తవ్యస్త మౌతుంది. మానవాళి పలు విపత్తులకు గురవుతుంది. ప్రకృతి వాతావరణ పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అవసరం. ఆధునికీకరణ 'పారిశ్రామికీకరణ, పట్టణీకరణ' శీఘ్రంగా విస్తరిస్తున్న కార్పొటీకరణ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలు మానవుని స్వార్థపరత్వం ప్రకృతి విధ్వంసం దిశగా కొనసాగడం శోచనీయం.

**ప్రకృతి విధ్వంసం**

మానవుడు తన భౌతిక అవసరాల కోసం తరతరాల ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడు. ప్రకృతి మీద ఆధిపత్యం సాదిస్తున్నానే మాయలో పడి మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతి రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది అన్న వాస్తవాన్ని మరిచిపోవడం వల్ల మానవ జాతి అనేక విపత్తులు ఎదుర్కోవడం గమనార్హం. ప్రకృతి రక్షితే మానవ రక్షిత అన్న సత్యాన్ని మరువ కూడదు. మానవుడు చేసే చర్యలు భవిష్యత్ తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించకపోవడం శోచనీయం.

**మానవ తప్పిదాలు ప్రకృతి విధ్వంసం**

మానవ తప్పిదాల వల్ల ప్రకృతి విధ్వంసానికి గురౌతుంది. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాశి (జీవులు) ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి. ప్రకృతికి భిన్నంగా నడిచే మానవుడు చేసే ప్రతి కూల చర్యల వలన ఏపాపం ఎరుగని మూగ జీవాలు భారీ మూల్యం చెల్లించవలసి వస్తుంది. మానవుడు సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రగతి, జీవావరణ రంగాల్లో సాధించిన ప్రగతి దానివల్ల కలిగిన మార్పులు మాత్రం ప్రకృతి స్వచ్ఛతకు ఉనికికి ముప్పుగా పరిమించాయి. ఒక పక్క వ్యవసాయ రంగములో హరిత విప్లవం తర్వాత అధిక దిగుబడులు పెంచేందుకు అధిక ఉత్పాదకత పేరున విచ్చల విడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం ఎక్కువైంది దీనివల్ల పంట దిగుబడి పెరిగింది కాని గాలి, నీరు, నేల కలుషితమైనాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. వ్యవసాయ రంగంలో ఉపయోగిస్తున్న క్రిమిసంహారక మందులు (అనేక వ్యాధులకు) రోగ కారకాలు అవుతూ ప్రజారోగ్యనికి ప్రమాదకరంగా పరిణమించింది. మరోపక్క అతి నీల లోహిత కిరణాల నుండి మానవులను కాపాడే 'ఓజోన్ పొరలో' మానవాళి స్వార్థం వల్ల ఏర్పడిన రంధ్రాలు రాను రాను విస్తరిస్తున్నాయి. వీటికి తోడు పట్టణీకరణ 'పారిశ్రామిక విప్లవం జనాభా పెరుగుదల'– 'రియల్ ఎస్టేట్ వ్యాపారం' అడవుల నరికివేత సహజ వనరుల విధ్వంసం ఇసుక మాఫియా మితిమీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని నాశనం చేస్తున్నాయి.
కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు అభివృద్ధి పేరున భారీ ప్రాజెక్టులను కాలుష్య కారక పరిశ్రమలను స్థాపిస్తు పర్యావరణం జీవావరణం ప్రకృతి విధ్వంసానికి పాల్పడడం గమనార్హం. దీనివల్ల అనేక సంఖ్యలో వృక్ష జాతులు జంతు జాతులు అంతరించాయి. మరికొన్ని అంతరించిపోతున్న జాబితాలోకి చేరాయి.

**ప్రకృతి రక్షణ సుస్థిరాభివృద్ధి**



మానవుడు ఉన్నన్ని రోజులు ప్రకృతి వనరులను ఉపయోగించుకోవాలి. తర్వాత తరానికి అందించాలి. ప్రకృతి వనరులు తరతరాల వారసత్వ సంపద వాటిని రక్షించాలి. భావి తరాల కోసం వీటిని భద్రపరచాలి. విధ్వంసం చేయకూడదు. వనరులను అనుభవించే హక్కు మాత్రమే వుంది. సమస్త జీవకోటితో నిండిన ప్రకృతిని సమిష్టిగా పంచుకోవాలి. గడచిన తరాలు ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకున్నారు. ప్రకృతి పర్యావరణాన్ని సంతులిన పద్ధతిలో ఉపయోగించారు.
ప్రకృతి దేవత భారతదేశములో ప్రకృతిని దేవతగా ఆరాధించే సంస్కృతి వుందన్న చారిత్రిక సత్యాన్ని మరువకూడదు. ఆధునికీకరణ పేరు మీద ప్రకృతి సహజ వనరులను విచక్షణారహితంగా అపరిమితంగా వినియోగిస్తూ పరిమిత వనరులను కాలుష్యం చేస్తూ భావితరాల వారికి ఆర్థిక, ఆరోగ్య సమస్యలను కానుకగా ఇస్తున్నాం. వారసులకు సంపద ఇవ్వాలని పోటీ పడుతున్న సమాజంలో స్వచ్ఛత గల ప్రకృతి పర్యావరణాన్ని ఇవ్వాలన్న స్పృహ లోపించింది. సుస్థిరాభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగించే దోరిణిని సమాజం విడనాడాలి. విచక్షణ రహితంగా అటవీ సంపదను విధ్వంసం చేయటం వల్ల ప్రకృతి విపత్తులు అకాల వర్షాలు వరదలు వచ్చి అపారమైన ఆస్తినష్టం ప్రాణ నష్టం సంభవిస్తుంది.

ఆధునిక సౌకర్యాల పేరు మీద మానవుడు విలాస జీవితానికి అలవాటుపడి కాలుష్య కారకమైన వస్తువులను ఉపయోగిస్తూ పర్యావరణానికి హాని చేస్తున్నాడు. పారిశ్రామికీకరణ పట్టణీకరణ విస్తరణ ఫలితంగా వాతావరణంలోకి అపరిమిత కర్బన ఉద్గారాలు విడిచి పెట్టడంవల్ల భూగోళం అగ్నిగోలంగా మారి గ్లోబల్ వార్మింగ్ కారణమై ఓజోన్ పొర క్షీణతకు మానవ చర్యలే ప్రత్యక్షంగా కారణం కావడం అంతే గకుండా మనకు ఊపిరిని ఇచ్చే వాయువును కూడ వాయు జల కాలుష్యం మనం పీల్చుకునే వాయువు కాలుష్య భరితమయింది. నదీ జలాలు కలుషితమై తాగునీటి కొరత ఏర్పడింది. పంటల దిగుబడి లోకీలకపాత్ర పోషించే తేనెటీగలు.. ఊరపిచ్చుకలు అంతరించి పోతున్నాయి. పంటల దిగుబడి తగ్గి ఆహారోత్పత్తి కోరత ఏర్పడి ఆహార విపత్తు ఏర్పడే ప్రమాదం ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ప్రకృతి పర్యావరణం పట్ల జరుగుతున్న నిర్లక్ష్యం విధ్వంసం. మానవుడు తన మేధస్సు ద్వారా అనేక పరిశోధనలు చేశాడు. ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ద్వారా అనేక ఆవిష్కరణలు చేశాడు. ఆధునిక టెక్నాలజీ వల్ల ఎంతో ప్రగతి పురోగతి అభివృద్ధి సాధించాడు. సాధించిన ప్రగతి ప్రకృతి పర్యావరణ వినాశనకరంగా పరిణమించింది. ప్రకృతిని రక్షించుకునే స్థితి రోజు రోజుకూ క్షీణిస్తుంది. దీనివల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఋతువులు గతి మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వరదలు తుఫానులు భూకంపాలు అగ్నిపర్వతాలు, సునామీలు మానవ జాతిని భయపెడుతున్నాయి. కరోనా లాంటి ప్రాణాంతక వైరస్‌లు సులువుగా విజృంభించి మానవ జాతిని మృత్యు కుహరంలోకి నెట్టినప్పటికి ప్రకృతి విధ్వంసాన్ని అదుపు చేయకపోవడం శోచనీయం. ప్రకృతి ఉపద్రవాలు మానవ దోషాలు ఒకదానికి ఒకటి తోడై ప్రపంచ మానవాళి నేడు భయం గుప్పెట్లో బతుకుతున్నారు. ప్రకృతి పర్యావరణ విధ్వంసాన్ని ఆపాలి. సహజ వనరుల సంరక్షణ ఉపయోగం గురించి అవగాహన కలిగించడానికి ప్రకృతి పరిరక్షణ పద్ధతుల పట్ల ప్రజలకు అవగాహన చైతన్యము శిక్షణా కార్యక్రమాలను సదస్సులను నిర్వహించాలి. ప్రకృతి రక్షణే మానవాళి రక్షణ అన్నది ఒక నినాదం కాకుండా ప్రజల జీవన విధానం కావాలి. భావితరానికి స్వచ్ఛమైన ప్రకృతిని బహుమతిగా ఇద్దాం. ప్రకృతి రక్షణ మనందరి కోసం భావితరాల కోసం మనిషి మనుగడ కోసం ఈ పర్యావరణం.

# వనపర్తి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్

వనపర్తి ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నిన్న వనపర్తి రాజీవ్ చౌక్ లో వనపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని ఇంటి దొంగల వల్ల వనపర్తి నియోజకవర్గం లో మెజార్టీ తగ్గిందని ఆరోపించారు. వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి బయటి నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తెలియని వాళ్ళు 20,30 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన వారిని ఇంటి దొంగలు ఇంటి దొంగలను నిందారోపణలు చేయడం ఎంత వరకు సమంజసం.
మీ పక్కనే ఉన్న కొంతమంది బయటి దొంగలు కాంగ్రెస్ పార్టీలో చేరి 20, 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిపై ఇలా విమర్శించడం సబబు కాదు. ఎమ్మెల్యే ఎన్నికలలో మీకోసం జిల్లా అధ్యక్షులుగా నేను, జిల్లెల చిన్నారెడ్డి ఎంతో కష్టపడి పార్టీ కోసం మీ గెలుపు కోసం పనిచేయలేదా. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నిజాయితీగల కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూడాలి. వనపర్తి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు అన్న మాటలను వాపసు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పార్టీ కోసం ఎవరు పని చేస్తున్నారు ఎవరు చేయట్లేదు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్న నాయకులు ఎవరని గుర్తించాలి. మనమందరం కలిసి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తూ రాబోవు స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై పని చేయాలి తప్ప ఇలా ఇతరులపై విమర్శలు చేయడం మానుకోవాలి. వనపర్తి ఎమ్మెల్యే సొంత మండలం అయిన పెద్దమందడిలో బిజెపికి 772



ఓట్లు లీడ్ వచ్చిందని, వనపర్తి పట్టణంలో బిజెపికి 1972 ఓట్లు లీడ్ వచ్చిందని, గణపురం మండలంలో బిజెపి పార్టీకి 1007 ఓట్లు లీడ్ వచ్చిందని, పెబ్బేరు పట్టణంలో బిజెపి పార్టీకి 823 ఓట్లు లీడ్ వచ్చిందని, వనపర్తి మండలంలో 1669, పెబ్బేరు మండలంలో 1960, శ్రీరంగాపురం మండలంలో 809, రేవల్లి మండలంలో 980, గోపాల్పేట మండలంలో 490 వారిగా ఓట్లు కాంగ్రెస్ పార్టీకి లీడ్ వచ్చిందన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు అని ఎమ్మెల్యే అంటున్నారు కాంగ్రెస్ పార్టీలోనే కొందరు పెద్దలు నాయకులు ఎమ్మెల్యే పై చెప్పమని ఒత్తిడి తెచ్చి చెప్పించడం జరుగుతుంది. ఎవరు అనేది ఇంటి దొంగలని జిల్లా అధ్యక్షునిగా నేను ఎమ్మెల్యేగా మీరు కూర్చొని ఎవరు తప్పు చేశారో అంతర్గతంగా చర్చించుకుని సమీక్ష చేసుకోవాల్సి ఉంటుంది. మీరు నిన్న రాజీవ్ చౌక్ లో బహిరంగంగా మాట్లాడడం వల్ల బాధ కలిగి ప్రెస్ మీట్ నిర్వహించారు. వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందే కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని, వనపర్తి పట్టణ ప్రథమ పౌరుడై ఉండి కూడా తన వార్డులో 550 ఓట్లు బిజెపి పార్టీకి లీడు రావడం జరిగిందనీ, బయటి దొంగలు ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందు వచ్చి గోవాలో ప్రమాణాలు చేసి బిఆర్ఎస్ తప్ప ఎవరికి ఓటు వెయ్యము అని చెప్పిన నాయకులు ఇంటి దొంగలని చెప్పడం మంచి పద్ధతి కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎమ్మెల్యే ఎన్నికల్లో మీకోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీలో ఉన్న కౌన్సిలర్లను మున్సిపాలిటీ చైర్మన్ గా, మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎందుకు చేయలేదు అడుగుతున్నాం. మీరు కొంతమంది నాయకులకే ఎమ్మెల్యే కాదు వనపర్తి నియోజకవర్గం ప్రజలకు అందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యేగా మేము అదే విధంగా భావిస్తూ, గౌరవిస్తున్నాం. స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఇరవై వేలు జిల్లా అధ్యక్షులు గా నేను ముప్పై వేల పాంప్లెట్లు స్వతహాగా ముద్రించారు. వాటిని నియోజకవర్గం మొత్తం ఓటర్లకు పంచడం జరిగిందని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారాయణ, పెంటన్న, రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకిరాములు, ఎల్లయ్య, బాబా, అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్, రాంచందర్, రామరాజు, మద్దిలేటి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్–1 ప్రిలిమ్స్ పక్కడ్బందీ గా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం**

వరంగల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బుధవారం వడ్డేపల్లిలోని పింగళి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పి. ప్రావీణ్య దిశా నిర్దేశం చేశారు. ఈనెల 9న జరగనున్న గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను అధికారులు పక్కడ్బందీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగళి మహిళా డిగ్రీ కళాశాలలో గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థుల భవిష్యత్తు దృష్ట్యా చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరిం చాలని పేర్కొన్నారు. సూపరిండెంట్లు, అబ్జర్వర్లు టీజీపీఎస్సీ నిబంధన లపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, అతి జాగ్రత్తగా గ్రూప్ –1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 17 కేంద్రాల్లో 9168 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలెటర్లను నియమించామని, ప్రతి కేంద్రం సీసీ కెమెరా నిఘాలో



ఉంటుందన్నారు. ఈ సారి బయోమెట్రిక్ హాజరు విధానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ నెల 9న ఉదయం 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుం దని తెలిపారు. ఏ చిన్న తప్పు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత ఓఎంఆర్ షీట్లు, హాజరైన అభ్యర్థుల సంఖ్య తేడా రాకుండా చూసు కోవాలని పేర్కొన్నారు. పరీక్షకు రెండు రోజుల ముందే సెంటర్ల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని తెలిపారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష ప్రశాంతం గా సాగేలా



ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రాల్లోకి అనుమతిం చాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు సరిగా పని చేస్తున్నాయో లేదో ఒకరోజు ముందే చూసుకో వాలని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కేంద్రాల్లో కనిపిస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అప్రమత్తం గా వ్యవహరించాలని సూచించారు. అభ్యర్థుల సిట్టింగ్ ఆరేంజ్మెంట్లు పక్కాగా నిర్వహించాలని, ఇబ్బందు లు పడకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చంద్రమౌళి, పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి తో జీవనం మానవాళికి మనుగడ

**- డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

పాలకీడు, జూన్ 05(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ యాజమాన్యం బుధవారం పెద్దయెత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని సంస్థ వైస్ ప్రెసిడెంట్(వర్క్స్) యన్.శ్రీనివాస్ రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్ లు మాట్లాడుతూ జన్మ భూమి తల్లి లాంటిది అని, పర్యావరణ రక్షణ ద్వారా సకల జీవాల ప్రాణాధార వనరులను కాపాడాలని, మన రోజువారీ పనులు లాగే మొక్కలు నాటడం,





పెంచటం కూడా తప్పనిసరిగా పాటించాలని, వాతావరణం లోని మార్పులను కేవలం చెట్లు నాటటం ద్వారా మాత్రమే నియంత్రించగలమని తెలిపారు. డెక్కన్ సిమెంట్స్ సంస్థ, నీటి వృధాని పూర్తిస్థాయిలో అరికట్టటమే కాక వృధా జలాలను ఫలవంతంగా వినియోగించుకునే దిశగా పాటుపడుతున్నదని, కొత్త సాంకేతికతతో నిర్మిస్తున్న యంత్రాలతో ఎంతో కాలుష్యాన్ని అరికట్టబడుతున్నదని తెలియచేశారు. వివిధ శాఖల అధిపతులు, స్టాఫ్, కార్మికులు అందరు కలిసి పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ రక్షణ దీక్షా ప్రమాణము చేసి, మూకుమ్మడిగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జి.యం.కళ్యాణ చక్రవర్తి, ప్రాసెస్ జి.యం.మస్తాన్, మెకానికల్ హెడ్ పి.యస్.రావ్ వివిధ శాఖల అధిపతులు, స్టాఫ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ర్యాంకులను, పర్సంటేజ్ లను కరపత్రాలలో ముద్రన

**- విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రవేట్ స్కూల్ , కళాశాలలు**

**- బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్**

వనపర్తి ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలోని ప్రవేట్ స్కూల్ మరియు కాలశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఈఓ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వనపర్తి జిల్లాల్లో మామ్స్ విజన్ హై స్కూల్ లో పదవ తరగతిలో 10/10 రాకున్నా కూడా గత 2019లో ఉన్న స్టూడెంట్ కి 10/10 వస్తే ఈ అకడమిక్ ఇయర్లో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రవేట్ యాజమాన్యులు ప్రవేట్ స్కూల్లకు మరియు కళాశాలకు ఎటువంటి సంబంధం లేకున్నా కూడా ప్రభుత్వం నుంచి పర్మిషన్ లేకుండా స్కూల్ కు వచ్చిన ర్యాంకులు పెట్టుకోకుండా విద్యార్థుల తల్లిదండ్రులను తప్పు ద్రువ




పట్టిస్తున్న కళాశాల ర్యాంకులను కూడా పెట్టుకుంటున్న యాజమాన్యుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ డిమాండ్ చేశారు.

# ముగిసిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్,వాలీబాల్ శిక్షణ తరగతులు









**- ముఖ్య అతిథిగా పాల్గొన్న యాచారం ఎస్ఐ వెంకట నారాయణ**

యాచారం, జూన్ 05(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, చింతపట్ల గ్రామం లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, వాలీబాల్ శిక్షణ తరగతులు ముగిశాయి. వేసవి సెలవుల సందర్భంగా చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో గత నెల రోజులుగా మన ఊరు మన బడి స్థాపకులు మహ్మద్ సాబేర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్,వాలీబాల్ శిక్షణ తరగతులు బుధవారం రోజు ముగిశాయి. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాచారం ఎస్ ఐ వెంకట నారాయణ హాజరయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ విధ్యార్థులకు జీవితంలో ఎలా ఎదగాలి, సమాజంలో ఇంగ్లీషు ప్రాముఖ్యత, ఆరోగ్యానికి ఆటల ఆవశ్యకత గురించి చాలా చక్కటి సందేశాన్ని ఇచ్చారు. సమాజంలో ఎలా ఎదగాలో, మన కుటుంబ పరిస్థితిని ఏలా మార్చాలో, గ్రామ అభివృద్ధికీ మనం ఎం చేయాలో, ఎదిగిన తరువాత ఎలా ఉండాలో, సమాజంలో చెడుకి ఏలా దూరంగా ఉండాలో వివరించారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన మన ఊరు మన బడి బృందాన్ని అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనురుద్రరెడ్డి మాట్లాడుతు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మన ఊరు మన బడి బృందాన్ని అభినందించారు. మనఊరు మనబడి స్థాపకులు మహ్మద్ సాబేర్ మాట్లాడుతు దాదాపు ప్రతి రోజు ఒక 60 పైన విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారని, గత నెల రోజుల నుండి ప్రతి రోజు ఉదయం ఇంగ్లీషు తరగతులు, వాలీబాల్ క్యాంప్ నిర్వహించారనీ, అనుభవం గల ఉపాధ్యాయులు పిరటి అంజయ్య, శ్రీహరి, శ్రీకాంత్, జహంగీర్ విద్యార్థులకు తరగతులు బోధించారనీ, వ్యాయామ ఉపాధ్యాయులు మహ్మద్ సాబేర్, విధ్యార్థులకు వాలీబాల్ శిక్షణ ఇచ్చారని తెలిపారు. అనంతరం మన ఊరు మన బడి ఆద్వర్యం లో ప్రభుత్వ బడుల్లో చదువుతూ పదిలో, ఇంటర్ లో రాణించిన విధ్యార్థులను నెల రోజులు సమయాన్ని కేటాయించి విధ్యార్థులకు తమ సేవలను అందించిన ఉపాధ్యాయులను యాచారం ఎస్ఐ వెంకట నారాయణ, మన ఊరు మన బడి అధ్యక్షులు మహ్మద్ సాబేర్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత అనురుద్రా రెడ్డి, సెక్రటరి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, జహంగీర్, శ్రీకాంత్, శ్రీహరి, గ్రామ పెద్దలు ఇబ్రాహీం, సుధాకర్ రెడ్డి, భిక్షపతి, వేణు, చరణ్, ముత్యాలు, రవి, యువకులు అరుణ్, నరేందర్, బన్నీ, సాయి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటిన టీజీఏ రాష్ట్ర అధ్యక్షులు**

హనుమకొండ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షులు మరియు కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మొక్కను పార్టీ కార్యాలయంలో నాటడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూడా మాజీ చైర్మన్ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి మొక్కలు ఎంతో అవసరమని,ఇంటికొక మొక్క నాటి ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కాలుష్య బారి నుండి కాపాడుకోవడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం పేరుతో కొన్ని కోట్ల మొక్కలు



నాటడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుతల సారంగపాణి, కేశవరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,చాగంటి రమేష్,రవీందర్, దామోదర్ రెడ్డి, బొల్లు రవి,ఖలీల్, శ్రీనివాస్, వెంకన్న,శ్రావణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# విరివిగా కనిపిస్తున్న ఆరుద్ర పురుగులు


**- ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**

**- రసాయనాల పిచికారీతో కనుమరుగు**

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్): చూడగానే ముద్దొచ్చే రూపం ఎర్రని తివాచీ సున్నితత్వం ముట్టుకుంటే మాసిపోతాయేమోననిపించే అందం దానికి తోడు ఆపన్నహస్తాన్ని అందించడంలో వీటికి సాటేదీ లేదనడం లో అతిశయోక్తి లేదు అవేంటబ్బా అని ఆలోచిస్తున్నారా? అవేనండీ మన రైతునేస్తాలైన ఆరుద్ర పురుగులు.. వానలు ప్రారంభం కావడంతో ఈ పురుగులు దర్శనమిచ్చాయి. దీంతో రైతు ల ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. కాలం కలిసొచ్చినట్లేనని, పంటలు బాగా పండుతాయని సంబురపడిపోతున్నారు. కీటక జాతికి చెందిన ఆరుద్ర పురుగులను 'మినుగులు', 'ఆరుద్ర పువ్వులు' అని పిలుస్తారు. కీటకాలను చూస్తేనే ఆమడదూరం పారిపోయేవారు సై తం వీటిని పట్టుకోకమానరు. తొలకరి వర్షాల అనంతరం 15 రోజులకు వచ్చే కార్తె ఆరుద్ర కార్తె.. కానీ ఈ కార్తె రాకముందే ఆరుద్ర పురుగులు రైతులను మురిపింపజేస్తున్నాయి. వీటికి, రైతులకు అవినాభావ సంబంధం ఉంది. మినుగులు విరివిగా కనిపిస్తే ఆ ఏడాదంతా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయన్న నమ్మకం అన్నదాతల్లో ఉన్నది. అందుకే నాటి నుంచి నేటి వరకు ఆరుద్ర పువ్వుల ఆగమనాన్ని రైతులు శుభపరిణామంగా భావిస్తారు.

### రైతుకు మేలు చేసే ఆరుద్ర..

అందానికే కాదు.. ఆపన్న హస్తాన్ని అందించడంలో తనకు సాటి మరెవరూ లేరని ఆరుద్ర మురిసిపోతుంది. తొలకరి దుక్కుల్లో



పంటనాశన కీటకాలను ఈ మినుగులు నాశనం చేస్తాయి. పంటను నాశనం చేసే కీటకాలతోపాటు వాటి గుడ్లను సైతం ఇవి తినేయడంతో మొక్కలు బలంగా ఎదిగి పంట దిగుబడి ఎక్కువగా వస్తుంది. అన్నదాతకు తెలియకుండానే ఆయన కష్టాలను పాలుపంచుకుంటూ పంటను కాపాడుతుంది.

### కనుమరుగవుతున్న ఆరుద్ర..

మనిషి స్వార్థం కోసం విచ్చలవిడిగా ఎరువులు, రసాయనాలను వాడుతూ పుడమి తల్లిని కాలుష్యం చేస్తున్నా రు. దీంతో రైతులకు ఎంతో మేలు చేసే కీటక జాతి అంతరించి పోతున్నది. అందులో ఒకటి ఆరుద్ర పురుగు. కొన్ని ప్రాంతాల్లో ఈ పురుగులకు ఎక్కువ డిమాండ్ ఉండడంతో వాటిని సేకరించి విక్రయించిన ఘటనలూ ఉన్నాయి. రైతులకు లాభసాటి పం టలను అందించడంలో తోడుండే ఆరుద్ర పురుగులను కా పాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# అసైన్ మెంట్ భూముల అన్యాక్రాంతాన్ని పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**- సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య**

తుర్కపల్లి, జూన్ 05(తీన్మార్ న్యూస్): మండలంలోని ముల్కలపల్లి గ్రామంలోని 33/8 గల సర్వేనెంబర్ లో అన్యాక్రాంతం అవుతున్న భూములను రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని, దళారులతో చేతులు కలిపి డబ్బులు దండుకొని పేదలకు అన్యాయంచేస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య మండిపడ్డారు. ప్రభుత్వ భూములపట్ల జరుగుతున్న అన్యాయాలపై ఎన్నోసార్లు ఫోన్ల ద్వారా,నేరుగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి సమాచారం ఇచ్చిన రెవెన్యూ అధికారులు నుంచి ఎలాంటి చర్యలు స్పందన గానిలేదని మండిపడ్డారు. గత వారం రోజుల క్రితం ముల్కలపల్లిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా సంబం ధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నా రని అన్నారు. నిరు పేద ప్రజలకు దక్కాల్సిన ప్రభుత్వ భూములు కొందరు దళారుల రూపం



లో అన్యాయంగా క్రయ విక్రయాలు జరుపుతు న్నారని, అట్టి అక్రమాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఎల్ల వేళల బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతుందని,భూమిలేని నిరుపేదలకు సమగ్ర సర్వే చేపట్టి, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు అందివ్వాలని సీపీఐ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

**ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలి**

**డీఐఈఓకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత**

వరంగల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, అనుమతి లేని కళాశాలల జాబితా విడుదల చేయాలని కోరుతూ బుధవారం ఇంటర్ విద్యాశాఖ అధికారి డీఐఈఓ మాధవ్ రావుకు ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేసే విధంగా చర్యలు చేపట్టి, ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్నఅధిక ఫీజులను నియంత్రించి,




ప్రభుత్వ అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేసి, ఇంటర్ నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అభిరామ్, శివ, రాకేష్ పాల్గొన్నారు.

# ఘనంగా తోట సుధాకర్ జన్మదిన వేడుకలు

హన్మకొండ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రజాపక్షం బ్యూరో తోట సుధాకర్ 54వ జన్మదిన వేడుకలు బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్, ప్రెస్ క్లబ్ ప్రతినిధుల సమక్షంలో తోట సుధాకర్ కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యామ్, దుర్గా ప్రసాద్, బొడిగె శ్రీనివాస్, పొడిశెట్టి విష్ణు వర్ధన్, సంపెట సుధాకర్, విజయ్ రాజ్, వీరగోని హరీష్, జర్నలిస్టులు అంతడుపుల శ్రీనివాస్, శోభన్ బాబు, సంతోష్, భరత్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, రమేష్, రాజు తదితరులు



పాల్గొన్నారు.

# పోరిక బలరాం నాయక్ గెలుపు సంబరాల్లో లక్ష్మీదేవిపేట గ్రామస్థులు

**లక్ష్మీదేవిపేటలో అంబరాన్నంటిన సంబరాలు**

**మిఠాయిలు పంచుకున్న చిన్న పెద్దలు**

వెంకటాపూర్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మంగళవారం రోజున బలరాం నాయక్ గెలుపు సంబరాలు అంబరాన్ని అంటాయి. గ్రామంలో ప్రతిఒక్క చిన్న పెద్ద, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. అంబేడ్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిచేస్తూ కష్టపడ్డ గ్రామంలోని రాష్ట్ర నాయకులకు, జిల్లా-మండల నాయకులకు, యూత్ నాయకులకు, అనుబంధసంఘాల నాయకులకు,



ప్రజాప్రతినిధిలకు, మహిళా సోదరీమణులకు, సీనియర్ నాయకులకు కార్యకర్తలకు పేరు-పేరునా పాదాభివందనాలు తెలియచేసారు.

# రైతులకు రుణమాఫీని అమలు చేయాలి

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు




వరంగల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): అఖిలభారత రైతుకూలీ సంఘం నర్సంపేట డివిజన్ కార్యవర్గ సమావేశం బుధవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు గట్టి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోటే రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని చెప్పి ఆచరించలేకపోయింది. పైగా, ఆగస్టు 15లోపు అమలు చేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటికే రైతులు అప్పుల బారిన పడి బ్యాంకులిచ్చిన రుణాలకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో గత 40 సంవత్సరాలుగా గిరిజన గిరిజన పేదలు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని వారికి శాశ్వత పట్టాలు లేకపోవడం వల్ల ప్రతి ఖరీఫ్ సీజన్లో ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి పంటలను ధ్వంసం చేస్తున్నారని, అలా జరగకుండా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంట నష్టపోతే వారికి 2005 యాజమాన్య హక్కు చట్ట ప్రకారం నష్టపరిహారం అందాల్సి ఉండగా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఇప్పటికైనా పూర్తి నష్టపరిహారం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే, పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన కోరారు. ఇందులో గత మోడీ ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలను చెప్పించి వారికి లాభాలు అందే విధంగా విధానాలు తయారు చేసిందని, ఇకముందు అలా జరగకుండా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామాలలో అసంబద్ధంగా కొనసాగుతున్నదని కూలీలకు ఒక రోజుకు రూ.125లను మాత్రమే అందుతున్నదని వారికి పనిచేసే ప్రాంతంలో తగిన సౌకర్యాలు ఉండడం లేదని, రోజుకు రూ.600 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, సంవత్సరానికి 150 నుంచి 200 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ కార్యదర్శి జక్కుల తిరుపతి, సభ్యులు గుగులోతు భద్రాజి, మల్లయ్య, వీరారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుదాం

### అర్హులైన చిన్నారులకు నూరు శాతం టీకాలు ఇప్పిదం
### డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య





ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రతి బుధవారం చిన్న పిల్లలకు టీకాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహించే రోజు. దీంట్లో భాగంగా బుధవారం డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి, కొత్తూరు, సర్వాపూర్ సబ్ సెంటర్ లతోపాటు రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు. మూడు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలలో దాదాపుగా 15 మంది పిల్లలకు టీకాలు ఇవ్వడం తనిఖీ చేశారు. దీనితోపాటు ప్రతి ఆశలకు, ఏఎన్ఎం లకు ముందుగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి డెలివరీ అయ్యి నెలన్నర రోజులు వరకు తల్లి పిల్లలను చూసుకోవలసిన బాధ్యత మన ఆరోగ్య శాఖ సిబ్బందికి ఉందని తెలిపారు. అలాగే మున్ముందు వర్షాకాలం ప్రారంభంఅవబోతున్నందున కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తల పై ఆశలకు ఏఎన్ఎం లకు తగు సూచనలు చేయడం జరిగింది. మార్గమధ్యములో బావి తీస్తున్న కూలీలు కనపడగా అది ఒంటిగంట సమయంలో ఆగి ఎండ తీవ్రత దానివల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమే కాకుండా వారికి ఓఆర్ఎస్ పాకెట్లు అందించి ఒక లీటర్ నీళ్లలో ఒక పాకెట్ కలిపి తాగాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, స్టాఫ్ నర్స్ మున్ని, ఏఎన్ఎం లు అల్లం సులోచన, అల్లం సుజాతలు మరియు ఆశలు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



గణపురం, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బుద్ధారం గ్రామంలో ముదిరాజు కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల శివసత్తుల పుణకాల మధ్య పుర వీధుల గుండా ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరపగా పెద్దమ్మ తల్లి అమ్మవారిని గ్రామస్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మాల భద్రయ్య, మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, ఆకుల సుభాష్, గ్రామ మాజీ సర్పంచులు గండ్ర ఆగమ రావు, సంగయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు మాల రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు గూళ్ల రాజకుమార్, బుద్ధారం గ్రామ ఉపసర్పంచ్, మల్లవేని రవి, కుల పెద్ద మల్లెవేని సారంగం, అల్లం స్వామి, వేణు, కుల సభ్యులు నీరేటి దేవేందర్, పిట్టల అజయ్, ఈర్ల రాజకుమార్, గూళ్ళ సమ్మయ్య, గూళ్ళ భద్రయ్య, పోలు నరసయ్య, గుళ్ల ఉప్పలయ్య, పోలు కుమార్, కోటంచ భద్రయ్య, బండి రమేష్, గుళ్ళ సారంగం, పిట్టల భాస్కర్, పోలు చిన్న భద్రయ్య, పోలు దేవేందర్, మాల దేవేందర్, గూళ్ల సారంగపాణి, బండి రమేష్, పోలు సతీష్ మల్లెవేని రజనీకాంత్, మాజీ యూత్ ఉపాధ్యక్షులు దాసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషి చెయ్యాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



హనుమకొండ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ లో ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో నేల పునరుద్ధరించడం, ఏడారీకరణను నిరోధించడం, కరువుని తట్టుకోవడం అనే అంశంతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ మానవాళి అవసరాల కోసం చేపడుతున్న చర్యలు భూమి, నీరు, గాలి పర్యావరణ వ్యవస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, ముఖ్యంగా ఒక సారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ వలన భూమిలోనీ నీరు చేరకుండా అడ్డు తగులుతున్నాయి అని దీని వల్ల భూమి నిస్సారం అవుతుందని దీనినీ మనం కట్టడి చెయ్యాలని అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్లాస్టిక్ ను వాడకుండా చర్యలు తీసుకున్నారని అలాగే హనుమకొండ కలెక్టరేట్ సముదాయంలో ప్లాస్టిక్ నీళ్ళ బాటిల్ లను మరియు ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణ మండలి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు తయారు చెయ్యాలని సూచించారు. గత పది సంవత్సరాల నుండి తెలంగాణ ప్రభుత్వం చెట్లు పెంచే కార్యక్రమం చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనందరం జిల్లాలో గ్రీనరీ ని వృద్ధి చెయ్యడానికి కృషి చెయ్యాలని అన్నారు.సమావేశం పాల్గొన్న విద్యార్థులు మరియు ఇతరులచే పతిజ్ఞ చేయించారు. ఈ కార్యమంలో డి.ఎఫ్.ఓ లావణ్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ సునీత మరియు సంబంధిత అధికారులు

# గుత్తి కోయ ప్రాంతాలలోని ఆరోగ్య సేవలు అందించాలి

### సోలార్ ప్యానల్స్ తో వ్యవసాయ రైతులకు ఉపాధి
### టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో సమావేశం
### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్): గుత్తి కోయ ప్రాంతాలలోని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. గుత్తి కోయ ప్రాంతాలలో రక్తహీనత, పౌష్టిక ఆహారా లోపంతో బాధపడే చిన్నారులకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలని టాటా ట్రస్ట్ సభ్యులలో జిల్లా కలెక్టర్ ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులు పంట పొలాలలో సోలార్ ప్యానల్స్ వినియోగించడం ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని, ఆసక్తి కలిగిన రైతులకు సోలార్ ప్యానల్స్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో, వాటి ద్వారా వచ్చే ఆదాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, మైనారిటీ సంక్షేమ అధికారి ప్రేమలత, టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ రీజనల్ మేనేజర్ భగీరథ గోప్, ఏరియా మేనేజర్ వెంకట్రావు మంత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవము సందర్భంగా మొక్కను నాటిన జిల్లా జడ్జి



జనగామ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో చెట్లను నాటడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత తగ్గి చల్లదనం ఏర్పడుతుంది అన్నారు. ఆక్సిజన్ పెరగటం వలన ఆరోగ్యవంతులు అవుతారు అన్నారు. ప్రకృతిలో ఏర్పడిన గాలి కాలుష్యం తగ్గుతుంది మరియు వృద్ధాప్యం త్వరగా రాదు అన్నారు. చెట్ల వలన చల్లదనం ఏర్పడుతుంది ఎక్కువ గా పండ్ల చెట్లను నాటడం వలన ఆ చెట్ల పైన ఆధారపడిన పక్షులు చిన్న చిన్న జంతువులు బ్రతుకుతాయని ప్రకృతిలో కొన్ని ప్రాణులను రక్షించిన వాళ్ళం అవుతాము అని అన్నారు. అదేవిధంగా ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒక ర్యాలీని కూడా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఈ సుచరిత అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, కుమారి కే సందీప్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై చంద్ర ఋషి మరియు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ డి వెంకట్రామ్ నరసయ్య, అలాగే న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాసెసింగ్ యూనిట్ ను తనిఖీ

### – పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలో విత్తన డీలర్ల షాపులను మరియు ప్రాసెసింగ్ యూనిట్లను జిల్లా అంతర్గత స్క్వాడ్ టీమ్ బి. వెంకటేశ్వర్లు, ఆలేరు ఏడిఏ, మోత్కూరు మండల వ్యవసాయ అధికారి స్వప్న లు కలిసి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో లైసెన్స్ కలిగి ఉన్నాయా, లేవా మరియు విత్తనాలు స్టాకు సంబంధించి లైసెన్స్ స్టార్ట్ నుండి తెచ్చారా, లేదా అని పరిశీలించారు. విత్తనాల ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ లో వివరాలు సరిగా లేనందువలన రూ.8,01,134/- రూపాయల విలువచేసే విత్తనాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. విత్తన స్టాప్ వివరాలను వాటి ధరలను ప్రతిరోజు స్టాక్ బోర్డులు నమోదు చేయాలని స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. రైతులు కొనుగోలుకు వచ్చేటప్పుడు స్టాక్ బోర్డులో ఉన్న ఏ విత్తనాలైనా అడిగి తీసుకోవచ్చని ఇందుకు ఏ ఒక్క డీలరు నిరాకరించిన ఉన్నదానికంటే ఎక్కువ ధర కి అమ్మిన స్థానిక వ్యవసాయ శాఖ అధికారికి ఫోన్ ద్వారా గాని ఏ రకంగా గాని ఫిర్యాదు చేసిన తో వారిపై తక్షణమే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు కచ్చితంగా కొనుగోలు చేసిన వాటికి బిల్లులు తీసుకోవాలని వాటిని పంట పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని లైసెన్సులు ఉన్న డీలర్ల దగ్గర విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులను కోరారు.






# ఎగ్జిట్ పోల్స్ సర్వేలో విఫలమైనందు బాధ్యత వహిస్తూ రిజైన్

### ఆపరేషన్ చాణక్య సౌత్ చీఫ్ రాజేందర్ కు లేఖలు పంపిన 5సభ్యులు



హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్లో ఆపరేషన్ చాణక్య స్ట్రాటజీ సంస్థ చెప్పిన సర్వే రిపోర్టు ఎగ్జిట్ పోల్స్ లో తమ అంచనాలు తలకిందులు అవ్వగా దీనికి సంబంధిత ఫెయిల్యూర్ రిపోర్ట్ అందించిన ఆంధ్రప్రదేశ్ ఆపరేషన్ చాణక్య ఇన్చార్జిలు ప్రణీత్ రెడ్డి మరియు హేమంత్ సుభాని, శ్రీ వాత్సవ్, ప్రియాంక చౌదరి, విష్ణు శ్రీనివాసన్ లు కలిసి తమ ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ ఎగ్జిట్ పోల్స్ ఫెయిల్యూర్ రిపోర్ట్ కు బాధ్యత వహిస్తూ సౌత్ ఇండియా చీఫ్ దత్తాత్రేయ రాజేందర్ కి తమ రిజైన్ లెటర్స్ పంపించడం జరిగిందని ఆ సంస్థ సౌత్ ఇండియా చీఫ్ దత్తాత్రేయ రాజేందర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. దీనిపై దత్తాత్రేయ రాజేందర్ స్పందిస్తూ ఈ ఫెయిల్యూర్ రిపోర్ట్ను తమ ఆపరేషన్ చాణక్య చీఫ్ యుధిష్టర్ గోస్వామితో మాట్లాడి ఫెయిల్యూర్ రిపోర్ట్ వెనుక ఇన్చార్జిల చీకటి కోణాలు, డీలింగ్స్ ఏమున్నాయి అని తమ ఆపరేషన్ చాణక్య కోర్ కమిటీలో డిస్కషన్ చేసి తదుపరి చర్యలు వారిపై తీసుకోవడం జరుగుతుందని మీడియా సమావేశంలో సౌత్ ఇండియా చీఫ్ దత్తాత్రేయ రాజేందర్ వివరించారు.

# పేద విద్యార్థికి అండగా నిలిచిన శ్రీ.ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్

### ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివసిస్తున్న లక్ష్మణ్ నాయక్ కంప్యూటర్ అప్లికేషన్ థర్డ్ ఇయర్ చదవడం జరుగుతున్నది అయితే ఈమధ్య తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తనకు కాలేజీ ఫీజు కట్టడం చాలా ఇబ్బందిగా ఉందని ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రెడ్డి పున్నారెడ్డికి తెలియజేయడం జరిగినది. దానికి సానుకూలంగా స్పందించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి తనకు తోచిన ఆర్థిక సహాయం తన తల్లిదండ్రులైనటువంటి సొంటిరెడ్డి రమణారెడ్డి మరియు వారి తల్లి సొంటిరెడ్డి సుశీల చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ దండే రాజు, పవన్, లాల్ బాబు మరియు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగినది.

# పెండింగ్ క్లైయిమ్స్ వెంటనే కార్మికుల అకౌంట్లో జమచేయాలి

### డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కి వినతి పత్రం ద్వారా విన్నపం

### బిఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్



వరంగల్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వివిధ రకాల క్లైయిమ్స్ సంబంధించిన డబ్బులు వెంటనే కార్మికుల అకౌంట్లో జమ చేయాలని బహుజన సంక్షేమ సంఘం బిఎస్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది కార్మికులు వివిధ రకాల క్లైయిమ్స్ సహజ మరణాలు ప్రమాదవశాత్తు మరణాలు వివాహాలు డెలివరీ కి సంబంధించి అప్లై చేసుకొని యున్నారని వారు అప్పు సప్పు చేసుకుని ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కనిండని ఎంతోమంది కార్మికులు నిర్మాణ కూలీలు వారికి సంబంధించిన క్లైమ్ డబ్బులు అకౌంట్లో పడుతాయని ఎదురుచూస్తున్నారు కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పడకపోవడం కార్మికులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని తక్షణమే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికుల నిర్మాణ కూలీల సమస్యలను దృష్టిలో పెట్టుకొని క్లైమ్ డబ్బులను వారి అకౌంట్లో జమ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్

# మిత్రపక్షాలే... ఈ సారి...

న్యూఢిల్లీ, జూన్ 5: 2024 ఈసారి 400 సీట్లు గెలవాలి.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ పెట్టుకున్న టార్గెట్. పార్టీ కార్యకర్తలకు.. నాయకులకు విధించిన టార్గెట్. రాముడికి గుడి కట్టించారు. త్రిబుల్ తలాక్ అమల్లోకి తెచ్చారు. కాశ్మీర్ లో జాతీయ జెండా ఎగరేశారు.. ఇన్ని చేశారు కాబట్టి బిజెపికి అడ్డేముంది. మోడీ చెప్పిన దాంట్లో తప్పేముంది. 400 ఖచ్చితంగా గెలుస్తారు. ఎన్నికలకు ముందు మేధావుల మాట ఇదే విధంగా ఉండేది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం కూడా ఇలానే కొనసాగేది. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ కూడా ఇదే విషయాన్ని చెప్పాయి. కానీ సీన్ కట్ చేస్తే.. ఫీల్డ్ రియాల్టీ లో ఏం జరిగింది.. మోడీ గెలవలేదు. విర్రవీగిన స్థాయిలో విజయం దక్కలేదు. అలాగని తలవంచే స్థాయిలో పరాజయం పొందలేదు.వాస్తవానికి 56 ఇంచుల ఛాతి ఉందని చెబుతుంటాడు.. మోడీ.. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశానికి ప్రధానమంత్రిగా ఎన్నడూ సామాన్య ప్రధానమంత్రి కాలేదు. ఆ ఊసే అతడికి గిట్టదు. రాయితీల పెంపు, ధరలు తగ్గింపు, జన రంజక పథకాలు అతనికి అసలు చేతకాదు. ఎంతసేపటికి ఆదాయం పెంచుకున్నామా? మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార బోతున్నామా? ఉ20 సమావేశాలు నిర్వహించామా? ప్రపంచానికి పెద్ద దిక్కుగా మారామా? అనేవే అతడికి పడతాయి. పెరుగుతున్న పన్నులు, వేధిస్తున్న ధరలు సామాన్యుడి జీవితాన్ని ఎలా ఇబ్బంది పడుతున్నాయో అతని పట్టించుకోలేదు.. ఒక్కనాడూ సమీక్ష చేయలేదు.ఇక ఈ ఎన్నికల్లో బిజెపికి సానుకూల అంశాలను ఒకసారి పరిశీలిస్తే.. మోడీ తన రాజకీయ చరిష్మాతో బిజెపిని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలబెట్టాడు. సంకీర్ణాలకు చరమగీతం పాడాడు. శాసించే మిత్రులను అడుగుదాకా తొక్కాడు. 2019లో మరింత బలాన్ని పెంచుకున్నాడు. ఫలితంగా అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికి ఏక లింగమయ్యాడు. స్థూలంగా చెప్పాలంటే మోడీ మాత్రమే మాట్లాడాలి. మోడీ చెప్పింది మాత్రమే వినాలి. అంతే మరో స్టార్ క్యాంపెయినర్ లేడు. పార్లమెంటు ఎన్నికల్లో దేశం మొత్తం చుట్టి వచ్చాడు. చివరికి తన స్థాయిని తగ్గించుకుని ఏవేవో అన్నాడు. అలాంటి మాటలు మోడీ నుంచి ఎన్నడూ వినలేదు. వినిపించలేదు. ఇది ఒక ప్రతిబంధకమైతే.. 10 సంవత్సరాలుగా లేని ఐక్యత.. ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలలో కనిపించింది.. ఫలితంగా మోడీ బలం 300 నుంచి 290 కి పడిపోయింది.. వాస్తవానికి ఎన్నికల పరిభాషలో దీనిని ఓటమి అని చెప్పలేం. అలాగని విర్రవీగే విజయం అని సూత్రీకరించలేం. మోటు భాషలో చెప్పాలంటే పైనుంచి కిందికి పడ్డాడు. అంతేతప్ప పూర్తిగా పడిపోలేదు. అలాగని ఓడిపోలేదు. 56 ఇంచుల ఛాతి 48 ఇంచులకు పడిపోయింది.ముందే చెప్పుకున్నట్టు మోడీ ఓడిపోలేదు. ఇప్పుడు కూడా ఆయనదే అధికార. అతడే ప్రధానమంత్రి. కాకపోతే సంకీర్ణ ప్రభుత్వం. సంకీర్ణ ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నితీష్ కుమార్ తో సహవాసం చేయాలి. చంద్రబాబుతో అంట కాగాలి. షిండే తో అలయ్ బలయ్ చెప్పుకోవాలి. అజిత్ పవర్ మీద ఆధారపడాలి.. కానీ, ఇక్కడే చంద్రబాబు లాంటి నాయకుడికి బిజెపి కంటే కాంగ్రెస్ లోనే దోస్తులు ఎక్కువ.. నితీష్ కుమార్ పరిస్థితి కూడా అంతే. సో అలాంటప్పుడు కీలకమైన నిర్ణయాలు మోడీ తీసుకునేందుకు వీలుపడదు. అడుగడుగునా చిక్కు ముళ్లు ఎదురవుతాయి. స్పీడ్ బ్రేకర్లు అడ్డు తగులుతుంటాయి. ఒకరకంగా దిన దిన గండం నూరేళ్ల ఆయుషు లాగా మోడీ కాలం గడపాలి. ఈ ఎన్నికల్లో మోడీ తన స్థాయిని తగ్గించుకున్నాడు. దేవుడు పంపిన మనిషి అంటూ తనను తాను కల్కి లాగా అభివర్ణించుకున్నాడు.. వాస్తవానికి రాజకీయాలలో నేను అనే అహం ఉండకూడదు అంటారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇలానే చెప్పుకొని బోల్తాపడ్డాడు. 2023 ఎన్నికల్లో చంద్రశేఖర రావు ఓడిపోయాడు. మోడీ కూడా అలానే చెప్పుకున్నాడు కానీ.. ఎక్కడో అయోధ్య రాముడు మన్నించి ఉంటాడు. ఈసారికి జాగ్రత్త బిడ్డ అంటూ దీవించి ఉంటాడు.. వాస్తవానికి బిజెపికి హిందీ బెల్టులో అత్యంత ఆశాజనకమైన ఫలితాలు వస్తుంటాయి. కానీ మోడీ ఏక నిరంజన్ వ్యవహారం వల్ల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బిజెపికి దూరమైందట. అందువల్లే అత్యంత నాసిరకమైన ఫలితాలు వచ్చాయట. ఒడిశా ఆదుకుంది, ఆంధ్రప్రదేశ్ అక్కున చేర్చుకుంది, కర్ణాటక ఉడిపి టిఫిన్ తినిపించింది, తెలంగాణ నెత్తిన పెట్టుకుంది.. లేకపోతే మోడీ పరిస్థితి మరో విధంగా ఉండేది.. అయితే ఇది సంకీర్ణ ప్రభుత్వం.. ఇబ్బంది ఎదురవుతుందని మోడీ ప్రధాని పీఠాన్ని వదిలేసి హిమాలయాలకు వెళ్లే రకం.. ఎందుకంటే మోడీ కుడి పక్కన అమిత్ షా ఉన్నాడు. అన్నిటికీ మించి ఏదైనా చేయగల గుజరాత్ వ్యాపారులు ఉన్నారు. కాకపోతే కొన్నాళ్లపాటు, నితీష్, షిండేల గోపి తరహా భాగస్వామ్యాన్ని అనుభవించాల్సిందే. అంతకుమించిన గత్యంతరం మరొకటి లేదు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

### – భాజపా ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### – మొక్కలు నాటి మోడీ కి శుభాకాంక్షలు తెలిపిన మండల బీజేపీ నాయకులు



నేరేడుచర్ల, జూన్ 05(తీన్మార్ న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం భాజపా శ్రేణులు నరేంద్ర మోడీ మూడోసారి భారతదేశ ప్రధాని అవ్వబోతున్న సందర్భంగా నేరేడుచర్ల పట్టణ బిజెపి కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి మన అందరిదీ అని మొక్కలు నాటడం కూడా అందరి బాధ్యత అని తెలియజేశారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పుడున్న అధిక ఉష్ణోగ్రతలకు 500 కోట్ల మొక్కలు నాటాల్సి ఉందని, ఇలా నాటడం వల్ల రాబోవు 10 సంవత్సరాలలో మన శరీర ఉష్ణోగ్రతకు సరిపోయేలా వాతావరణ ఉష్ణోగ్రత ఉంటుందని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు అయినా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు అంబటి నాగేశ్వరరావు, కాల్వ సైదులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, ఎరమాద పూర్ణచంద్రరావు, వలికి బిక్షం, ఆఫీస్ ఇంచార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి, కొణతం కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాల చేపడుతున్న పనులు మరియు విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట: జిల్లా కలెక్టర్ మను చౌదరి కొండపాక మండలం కేంద్రంలోనీ జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాల పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో భవనాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర వసతులు సౌకర్యవంతంగా ఉంటేనే విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెడతారని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మెజర్, మైనర్ రిపేర్లను చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులతో పాటు అదనంగా ఇంకా ఏమైనా మైనర్ వర్క్స్ పెండింగ్లో ఉంటే అనుమతి తీసుకొని చేపట్టాలని అన్నారు. బాలర ఉన్నత పాఠశాల భవనం ముందు భాగంలో భవనం పెచ్చులుడుతున్నదిగా గమనించగా అది పూర్తిగా డిమాలిష్ చేసి దాని స్థానంలో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బడిబాట కార్యక్రమం గురించి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు.

అనంతరం కొండపాక మండల కేంద్ర పరిధిలోని రాజీవ్ రాహదారి పక్కనే గల మహిళా సమైక్య భవనంలో ఏర్పాటుచేసిన స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్ఎచ్ జి మహిళలతో మాట్లాడారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేలా వేగంగా ఏకరూప దుస్తుల కుట్టడం పూర్తి చేయాలని మహిళా సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రికి భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లా పరిధిలో గల ములుగు అసెంబ్లి నియోజకవర్గం చెందిన మహబూబాబాద్ నుండి కౌంటింగ్ ముగిసిన అనంతరం తిరిగి వచ్చిన ఈవీఎంలు, వివి ప్యాట్ లతో పాటు ఎన్నికల సంబంధ పేపర్ లు (సామాగ్రి)ని కలెక్టర్ పరిశీలించి, కలెక్టరేట్ లోని ఈ వి ఎం గోడౌన్ లో భద్రత పరచి, సీల్ వేసి భద్రత కల్పించడం జరిగిందని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల మెటీరియల్ ను 45 రోజుల పాటు ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో, నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సంబంధిత ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

### ప్రతి ఒక్కరి భాధ్యత పర్యావరణాన్ని రక్షించాలి

### మొక్కను నాటిన మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



హైదారాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బుధవారం హైదారాబాద్ మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లు, మానవాళికి, మనిషి మనుగడకు జీవనాధారం ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గ్రహించి చెట్లను పెంచడం, వాటిని సంరక్షించడం చేయాలని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు చెట్టును మనం కాపాడితే ఆ చెట్టు మనల్ని కాపాడుతుంది మానవ జాతి మనుగడకు తొలి మెట్టు చెట్టు అని మనమందరం భాధ్యత తీసుకొని మన పరిసరాల చుట్టూ మన ఇళ్ల చుట్టూ మీరు పని చేసే కార్యాలయ ఆవరణం లో చెట్లను నాటాలి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కంకణ బద్దులం కావాలని మంత్రి అన్నారు.

# వర్తక,వాణిజ్య వ్యాపారులు మున్సిపల్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

### -పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత

### -నిబంధనలు పాటించనిచో జరిమానాలు విధిస్తాం

### -మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి హెచ్చరిక

మంథని: మంథని మున్సిపల్ పరిధిలోని వర్తక, వాణిజ్య వ్యాపారాలు నిర్వహించే నిర్వాహకులు మున్సిపల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి సూచించారు. మంథని పట్టణంలోని పలు వీధులను మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదరాలను వేస్తూ తమ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడమే కాకుండా చుట్టుపక్కల వారికి అసౌకర్యాలు కలిగిస్తున్నారని అటువంటి చర్యలను ఇకనైనా మానుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేస్తూ జరిమానాలను విధిస్తామని హెచ్చరించారు.నిత్యం తమ సిబ్బంది వాహనాల ద్వారా చెత్తను సేకరిస్తున్నారని అయినప్పటికీ కొంతమంది వ్యాపారస్తులు తమ దుకాణాలలోని చెత్తను ఇష్టాను రీతిలో రోడ్లపై వేస్తున్నారని అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితిలో సహించబోమని కచ్చితంగా మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ వ్యాపారాలను నిర్వహించుకోవాలని సూచించారు. మంథని కేంద్రం మనందరికీ ఇల్లు లాంటిదని మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఆ బాధ్యతను ప్రతి ఒక్కరు కచ్చితంగా నిర్వర్తించాల్సిందేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, చొప్పకట్ల హనుమంతు, కుర్ర లింగయ్య లతోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం



వనపర్తి ప్రతినిధి, జూన్ 05(తీన్మార్ న్యూస్): ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా, జంగమయి పల్లి గ్రామంలో ఎంపీడీవో వివిఎస్.సద్గుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వివిఎస్.సద్గుణ మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మనందరి దని, ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నార ని ఎంపిడిఓ వివిఎస్.సద్గుణ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయరాం, టీఏ రాఘవేంద్రర్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరపాగ కరుణాకర్, భాస్కర్, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# జైలు నుంచి గెలిచిన అమృత్ పాల్ సింగ్

ఛండీఘడ్, జూన్ 5, సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వెలువడ్డాయి. దేశ వ్యాప్తంగా ఉత్కంఠ రేకెత్తించిన ఈ ఫలితాల్లో ఊహించని వ్యక్తులు ఓటమి పాలవ్వడం, అసలు ఊహించని వ్యక్తులు గెలుపొందడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.ఓ వైపు ఎన్నికల్లో భారీగా ప్రచారాలు చేసిన బడా నాయకులు కూడా గెలుపొందుతున్న క్రమంలో, వారికే పోటీ ఇస్తూ జైలు నుంచి పోటీ చేసిన ఓ స్వతంత్ర అభ్యర్థి గెలుపొందడం సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. పంజాబ్ లో వేర్పాటు వాది అయిన అమృత్ పాల్ సింగ్ సార్వత్రిక ఎన్నికలు 2024లో ఘన విజయం సాధించారు.

ఖదూర్ సాహిబ్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థి కుల్బీర్ సింగ్ జీరాపై 1.78 లక్షల భారీ మెజార్టీతో గెలుపొందారు.అయితే అమృత్ పాల్ సింగ్ జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టై అస్సాంలోని దిబ్రూగఢ్ జైలులో ప్రస్తుతం ఖైదీగా ఉన్నారు. ఈ తరుణంలో జైలు నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఆయనను ప్రజలు గెలిపించడం ఆసక్తిగా మారింది. కాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కుల్బీర్ సింగ్ జిరాకు 1,96,279 ఓట్లు వచ్చాయి.

# మల్లిక్ తేజను ఉద్యోగం నుండి తొలగించాలి

### యూత్ కాంగ్రెస్ నేతలు ప్రజావాణి లో ఫిర్యాదు

జగిత్యాల, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వ్యతిరేకించి మాట్లాడిన తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు ఎస్.వి. మల్లిక్ తేజను ఉద్యోగం నుండి తొలగించాలని జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మధు ప్రజావాణిలో మల్లిక్ తేజ పై ఫిర్యాదు చేశారు.ఈ సంధర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ మధు మాట్లాడుతూ

జయ జయహే తెలంగాణా...రాష్ట్రగీతం విషయంలో నాకు అవకాశం ఇస్తానని చెప్పి ఇవ్వకుండా సీఎం అన్యాయం చేశారని మల్లిక్ తేజ మాట్లాడడం అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ముఖ్యమంత్రి నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు అతన్ని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని కోరారు. ఇట్టి ఫిర్యాదులో జగిత్యాల అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ఆసది హరీష్,రజ్జిబాబా, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కొండ్ర రాజేష్, యూత్ నాయకులు ఎన్నం మధుకర్ రెడ్డి ,వినయ్,అద్నాన్,రవి, నారపాక రెడ్డి,ప్రణయ్, తదితరులు ఉన్నారు.

# రవాణా శాఖ ప్రక్షాళన షురూ...

నిజామాబాద్: తెలంగాణలో పలు జిల్లాలలో ఆర్టీఓ కార్యాలయాలలో , బోర్డర్ చెక్ పోస్ట్ లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్ధిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయాలపై ఒకేసారి అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేశారు. ఆర్టీఏ ఏజెంట్లు, ఆఫీసర్లను విచారిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇన్నాళ్లూ అడ్డూ అదుపూ లేకుండా సాగిన రవాణా శాఖ అధికారుల ఆగడాలు తారాస్థాయికి చేరుకున్నాయి. దాదాపు గత ఐదారేళ్లుగా రాష్ట్రంలోని ఆర్టీఏ కార్యాలయాలు, చెక్ పోస్టులలో భారీ ఎత్తున అవినీతి కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ జరిపిన దాడుల్లో విస్తుపోయే అంశాలు బయటపడ్డాయి. ఏకంగా కార్యాలయాలలోనే పెద్ద మొత్తంలో డబ్బులు దొరికాయి. ఇన్ని జరుగుతున్నా ఆర్టీఏ ఉన్నతాధికారులు మౌనంగా ఉన్నారంటే క్షేత్ర స్థాయిలో జరిగే తంతు మొత్తం వీళ్లకి తెలిసే జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా శాఖలో ఆన్ లైన్ సర్వీసులు అంటూ ఎంత ఊదరగొట్టినా..ఆర్టీఏ బ్రోకర్లదే హవా. ఆర్టీఏ శాఖలో కొందరు ఉన్నతాధికారులు ప్రైవేటుగా కొందరు బ్రోకర్లను నియమించుకుని వాహనదారులనుంచి అడ్డగోలుగా లంచాలు వసూళు చేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యావరేజ్ న ఒక్కో చెక్ పోస్ట్ లో ఏడాదికి ఆరు నుంచి ఎనిమిది కోట్ల మేరకు అవినీతి జరుగుతోందని అంచనా.పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్ కావాలంటే టూ వీలర్ కు ఓ రేటు, కారుకు మరో రేటు, స్కూళ్లు, కాలేజీల వంటి బస్సుల లైసెన్స్ లకు మరో రేటు, రవాణా వాహనాల ఫిట్ నెస్ రెన్యువల్ కు ఓ రేటు, లెర్నర్ లైసెన్సుకు కంప్యూటర్ పరీక్షకు ఓ రేటు చొప్పున వసూలు చేస్తున్నారు. ఒకవేళ వాహనదారులు నేరుగా వెళితే ఏదో ఒక సాకు చెప్పి వాళ్లను మళ్లీ మళ్లీ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ చివరాఖరికి బ్రోకర్లే శరణ్యం అనేటట్లు చేస్తున్నారు. ఇలా బ్రోకర్ల ద్వారా వెళ్లే అప్లికేషన్లకు పెన్సిల్ తో ఓ కోడ్ ఉంటుంది. ఆ కోడ్ చూడగానే వెంటనే పనులు చకచకా అయిపోతాయి. అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు సైతం అక్రమాలకు అడ్డాగా మారాయి. తెలంగాణ–ఆంధ్రా సరిహద్దులో ఉన్న అశ్వారావుపేట చెక్ పోస్టులో భారీ ఎత్తున అవినీతి జరుగుతోంది. ఇక్కడ సంవత్సరానికి ఏడు నుంచి ఎనిమిది కోట్ల అవినీతి జరుగుతోందని అంచనా. అప్లికేషన్లు, అనుమతులు అన్నీ కరెక్ట్ గానే ఉన్నాయంటూ లంచం ఇవ్వకుండా వెళుతున్నా లారీలను వెంబడించి కేసులు పెట్టి వాళ్ల నుంచి 20 వేల రూపాయలు జరిమానాలు విధిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బడి బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలకు ఫిట్ నెస్ రెన్యువల్ సర్టిఫికెట్లు కేవలం బ్రోకర్ల ద్వారా వస్తేనే పనులు జరుగుతున్నాయిరంగారెడ్డి జిల్లాలో ఓ కీలక కార్యాలయానికి కొద్దినెలల క్రితం కొత్త అధికారి వచ్చాక ప్రైవేటు వ్యక్తులను ఆర్టీఏ కార్యాలయంలోకి అనుమతించడం ఆపేశారు. సదరు అధికారి సెలవులో ఉన్నప్పుడు కిందిస్థాయి అధికారులు దళారులకు ఎర్రతివాచీ పరుస్తున్నారు. పాత వాహనాలకు యజమాని వివరాలు మార్చాలన్నా ఇక్కడ డబ్బు ముట్టజెప్పాల్సిందే. వాహనాల ఫిట్ నెస్ పరీక్షకు ఆటోకు రూ.300, ట్రాక్టర్ కు రూ.500 చొప్పున ఇవ్వాలి. కామారెడ్డి జిల్లాలో ఓ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులో కొద్ది కాలం క్రితం ఏకంగా 21 మంది రవాణా అధికారులు డిప్యూటేషన్ పై కొనసాగారు. హై లెవెల్ పైరవీలతో చాలాకాలం పాటు తిష్టవేసిన వారిని ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి పింపింది. ఇక్కడ ఉన్న ఉన్నతస్థాయి అధికారులు దాదాపు 20 మంది ప్రైవేటు సిబ్బందిని నియమించుకున్నారు. వారి ద్వారా రోజుకు 15 లక్షలకు పైగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇలా చూసుకుంటే ఆర్టీఏ శాఖలో ఇలాంటి వసూల్ రాజాలను ప్రోత్సహించింది బీఆర్ఎస్ సర్కారే అన్నది అర్థమవుతోంది.తెలంగాణలో అవినీత రహిత పాలన అందిస్తామని, అవినీతికి ఎవరు పాల్పడినా ఉపేక్షించమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు అనుగుణంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు అడుగులు వేస్తున్నారు. ఆ ప్రక్రియలో భాగంగానే దశాబ్దాలుగా ఆర్టీఓ కార్యాలయాలలో పేరుకుపోయిన లంచగొండుల పనిపట్టే పనిలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో లంచాలతో బదిలీలను ఆపుకుంటూ ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసుకుని కూర్చున్న అధికారులకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం చుక్కలు చూపించనుంది.

## సర్కారు భూముల పరిరక్షణే ధ్యేయం




### – కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి

కాప్రా, జూన్ 05(తీన్మార్ న్యూస్): సర్కారు భూముల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, జవహర్నగర్లో అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. కాప్రా తహశీల్దార్ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో గుడెసెలు, రేకుల షెడ్డులు వేస్తూ పాగా వేయాలని చూస్తున్న అక్రమార్కుల భరతం పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ



హనుమకొండ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ఈస్ట్ జోన్ డీసీపీ రావుల గిరిధర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్డికాలనీలోని అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం కోసం అసోసియేషన్ బాధ్యుడు పెద్దోజు వెంకటచారి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఎంజీఎం ఆస్పత్రిలో 35వ సారి రక్తదానం చేశాడు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ చారి, వేణు, రాము, సర్వేశ్వర్, రాజు, రవీందర్, సిద్దోజు రాకేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి పార్లమెంట్ లో లేని ప్రాతినిధ్యం

హైదరాబాద్, జూన్ 5: ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయనే సామెత సమకాలీన రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితికి సరిగ్గా సరిపోతుందని చెప్పాలి. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత తొలి పార్లమెంట్ ఎన్నికలకు కేసీఆర్ కుటుంబం దూరంగా ఉండటం బీఆర్ఎస్ను ఊహించని దెబ్బ కొట్టింది. లోక్సభలో ప్రాతినిధ్యం లేకుండా పోవడం మరో దెబ్బ. 2014 నుంచి 2023 నవంబర్ వరకు దాదాపు పదేళ్లు తెలంగాణ అధికార పార్టీగా చక్రం తిప్పిన బీఆర్ఎస్కు మొన్నటి అసెంబ్లీ ఎన్నికలు చేదు ఫలితాన్ని అందించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ఒక్కొక్కరూ పార్టీని వీడటం బీఆర్ఎస్ను మరింత దెబ్బకొట్టింది. ఇప్పుడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాతా తెరవలేకపోవడం ఊహించని పరిణామమే. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత బీఆర్ఎస్కు లోక్సభలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారి కేసీఆర్ కుటుంబం నుంచి ఎవరూ లోక్సభ బరిలో నిలబడ లేదు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 2004లో జరిగిన ఎన్నికల్లో కరీంన గర్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. అప్పటి యూపీఏ సర్కారులో ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2006, 2008లో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఆయన విజయం సాధించారు. 2009లో ఆయన మహబూబ్నగర్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడంతో కేసీఆర్ సీఎం అయ్యారు. ఆ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి కేసీఆర్ కుమార్తె కవిత ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆమె బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఈ ఎన్నికల్లో ఆమె పోటీ చేయలేదు. అలాగే కేసీఆర్ కుటుంబం నుంచి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయలేదు. వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు చాలా మంది విముఖత చూపారు. టికెట్ ప్రకటించిన తర్వాత చాలా మంది పార్టీ ఫిరాయించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో సాధించిన విజయంతో బీఆర్ఎస్ అగ్ర నేతలు తామేదో అద్భుత విజయం సాధించామని ఇదే విజయ పరంపర ఇకపై కొనసాగుతుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు చాలా తేడా ఉంటుంది. అక్కడ అనుకూలించే అంశాలు వేరేరకంగా ఉంటాయి. అయితే రీసెంట్ ఎగ్జిట్ పోల్స్ అంశాలు , ప్రస్తుత ఓటింగ్ సరళి పరిశీలిస్తే బీఆర్ఎస్ కు అనుకూలంగా లేవని అర్థం అవుతోంది. దాదాపు 12 సంస్థల ఎగ్జిట్ పోల్ అంచనాలు పరిశీలిస్తే బీఆర్ఎస్ పతనం దిశగా అడుగులు పడుతున్నట్లే కనిపిస్తోంది. పార్లమెంట్ ఫలితాల సరళి కూడా అలానే ఉంది. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కు పతనం తప్పదని రాజకీయ పండితులు లెక్కలు వేస్తున్నారు. మరికొందరైతే ఫలితాల తర్వాత మళ్లీ కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితం అవుతారని జోస్యం చెబుతున్నారు. పదేళ్ల పాటు తిరుగులేని అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పతనం అంచున పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో కనీసం ప్రతిపక్ష హోదా అయినా దక్కించుకున్న గులాబీ పార్టీ పార్లమెంట్ ఫలితాలు వచ్చే నాటికి కేవలం సింగిల్ డిజిట్ లేక సున్నా స్థానాలతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోందని రాజకీయ పండితులు చెబుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ కూడా గంపగుత్తగా బీఆర్ఎస్ పరిస్థితి దాదాపు ఇంతే అన్నట్లుగా అంచనా వేశాయి. ఎమ్మెల్సీ విజయం చూపించి కార్యకర్తలలో ఆత్మస్థయిర్యం నింపే ప్రయత్నాలు చేస్తున్నారు బీఆర్ఎస్ అగ్రనేతలు. నేటి ఫలితాల తర్వాత పార్టీ పరిస్థితి ఏమిటని బీఆర్ఎస్ నేతలు ఆలోచనలో పడ్డారు. ఇప్పటికే ఇతర పార్టీలకు వలస వెళ్లిన నేతలతో సహా కొత్తగా మరింతమంది పార్టీని వీడే సూచనలు కనిపిస్తున్నాయి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని రకాల గాంభీర్యపు ప్రకటనలైనా చేయవచ్చు గానీ, ఈ ఎన్నికల ఫలితాల సరళి మాత్రం కేసిఆర్ దళం పతనాన్ని స్పష్టంగా నిర్దేశిస్తున్నాయి. 12 సంస్థలు వెలువరించిన ఎగ్జిట్ పోల్ ఫలితాలలో.. ముగ్గురు భారత రాష్ట్ర సమితికి కేవలం సున్న స్థానాలు మాత్రమే దక్కుతాయని అంచనా వేశారు! అదే సమయంలో మరో నాలుగు సంస్థలు సున్న నుంచి ఒక్క స్థానం దక్కే అవకాశం ఉన్నదని చెప్పుకొచ్చాయి. ఒక సంస్థ నుంచి మూడు స్థానాలు దక్కుతాయని అంచనా వేస్తుండగా, మరో ఇద్దరు రెండు స్థానాలు గెలుస్తారని, ఒకే ఒక్క సంస్థ న్యూస్ 18 మాత్రం రెండు నుంచి ఐదు స్థానాలలో భారత రాష్ట్ర సమితి విజయం సాధిస్తుందని అంచనావేయడం జరిగింది. అయితే వీటన్నింటికీ భిన్నంగా అస్సలు ఒక్క స్థానంలో కూడా బీఆర్ఎస్ పోటీ ఇవ్వలేక మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పార్లమెంటు ఎన్నికలలో కూడా ఆ పార్టీ పరిస్థితి దయనీయంగా ఉండబోతున్నదని ముందే అర్థమైంది ఆ పార్టీ ఎంపీలు పలువురు భారతీయ జనతా పార్టీ కాంగ్రెసులలో చేరిపోయారు. అలాగే టికెట్లు కేటాయించే సీజన్ వచ్చిన తర్వాత ఎంపీ టికెట్లు ఇస్తామంటే పలువురు సీనియర్ నాయకులు మాకు వద్దంటే వద్దంటూ తిరస్కరించారు. ఎంపీగా పోటీ చేసే ఉద్దేశం లేదని అన్నారు. కొందరైతే టికెట్ ప్రకటించిన తర్వాత కూడా మాకు వద్దని తిరస్కరించారు. ఒకవైపు కేసీఆర్ పిలిచి మరీ టికెట్ ఇస్తానని అన్నప్పటికీ పుచ్చుకోకుండా వద్దని అన్నవారు.. మరొక పార్టీలోకి గెంతి అక్కడ టికెట్ తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. భారత రాష్ట్ర సమితి పార్లమెంటు ఎన్నికలలో ప్రభావశీలంగా ఉండగలదనే నమ్మకం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులలో పూర్తిగా సన్నగిల్లి పోయింది. వారందరి అంచనాలకు తగినట్లుగానే ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా వచ్చాయి. ఇవన్నీ ఉత్తుతివే అని, మేము గెలిచి తీరుతాము అని, తండ్రి కొడుకులు చెప్పుకోవచ్చు గాక.. ఇంకో రెండు రోజుల్లో ఆ మాట చెప్పగల అవకాశాన్ని కూడా వారు కోల్పోతారు! ఇప్పటికైనా మేలుకుంటే కనీసం రాబోయే ఐదేళ్లలో పార్టీని కాపాడుకోవడానికి వారు శ్రద్ధ పెట్టడం కుదురుతుంది. ఇంకా అహంకారం వీడకుండా, వాస్తవాలను గుర్తించకుండా ఆత్మవంచనతో నడుచుకుంటే నష్టపోయేది కల్వకుంట్ల కుటుంబమే. ఐదు నెలల కాంగ్రెస్ పాలనకు, తమ పదేళ్ల పాలనకు తేడా చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని కేసీఆర్ కేటీఆర్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు విస్తృతంగా ప్రచారం చేసినా ఆదరించలేదు. పోటీచేసిన స్థానాల్లో మహబూబాబాద్, ఖమ్మంలో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు. హైదరాబాద్లో లోక్సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాలుగో స్థానానికి పరిమితమైంది. మిగిలిన 14 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ మూడో స్థానంలోలో నిలిచింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లలో బీఆర్ఎస్ కేవలం 16.69 శాతం ఓట్లు మాత్రమే రాబట్టగలిగింది. సంఖ్యాపరంగా ఇది పెద్దగానే కనిపిస్తున్నా అవి సీట్ల రూపంలోకి మారలేదు. ఓట్లపరంగా చూస్తే ఇది కేవలం 36 లక్షల 19 వేల 626 మాత్రమే.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలు గెలిచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు.

## నీట్ లో ప్రతిభ చాటిన మీసాల శృతి



గరిడేపల్లి, జూన్ 05((తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే నీట్– (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) యూజీ ఫలితాలలో గరిడేపల్లి మండలం కట్టవారిగూడెం కి చెందిన మీసాల శృతి 421 మార్కులతో ప్రతిభ చాటింది. బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో మొత్తం 720 మార్కులకు నిర్వహించిన నీట్ ఎంట్రన్స్ ల ఎస్సీ కేటగిరీలో 29729 ర్యాంక్ సాధించింది. తమ కుమార్తె నీట్ ఎంట్రెన్స్ లో ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులు మీసాల నాగరాజు, మరియమ్మ లతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మెజార్టీలలలో రికార్డ్

హైదరాబాద్, జూన్ 5: తెలంగాణ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, బీజేపీ పార్టీ 8 సీట్లు, ఎఐఎంఐఎం ఒక స్థానం గెలుచుకుంది. అందులో చాలా మంది అభ్యర్థులు తమ ప్రత్యర్థుల మీద భారీ మెజార్టీతో గెలుపొందారు. మరికొంత మంది స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుకుకోగా, అత్యల్ప మెజార్టీతో బీజేపీ అభ్యర్థి విజయ తీరాలకు చేరారు. రాష్ట్రంలోని 17 లోక్సభ స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. అయితే ఈసారి తొలిసారి లోక్సభలో అడుగుపెడుతున్న వారే అత్యధిక మెజార్టీ సాధించడం విశేషం. ఇందులో కాంగ్రెస్ నుంచి గెలిచిన కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, రామ సహాయం రఘురాం రెడ్డి బీజేపీ నుంచి గెలిచిన రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, డికె అరుణ, గడ్డం వంశీకృష్ణ ఉన్నారు. అవకాశం వచ్చిన తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి చట్టసభల్లో అడుగుపెడుతున్నారు. అయితే అత్యధిక మెజార్టీతో గెలుపొందింది.. నల్గొండ లోక్సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చింది. ఏకంగా ఐదులక్షల 60వేలకు పైగా అధిక్యంతో ప్రభంజనం సృష్టించారు. తెలంగాణ చరిత్రలోనే భారీ మెజార్టీ సాధించి రికార్డ్ సృష్టించారు రఘువీర్ రెడ్డి. మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నల్గొండ పార్లమెంట్పై స్పెషల్ కేర్ తీసుకున్నారు. దేశంలోనే నల్గొండ సెగ్మెంట్లో భారీ అధిక్యత సాధిస్తామని ముందు నుంచి చెప్తున్నారు. బరాబర్ ఐదులక్షల మార్క్ క్రాస్ చేస్తామని సవాల్ చేశారు. పార్టీ సభ్యత్వంలో ఈ ఎంపీ సెగ్మెంట్ మొదటి స్థానంలో ఉందని అదే జోష్తో విక్టరీ కొడతామని చెప్పి తమ సత్తా ఏంటో నిరూపించారు. ఇక ఖమ్మం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన రఘురాం రెడ్డి సైతం భారీ మెజార్టీ గెలుపొందారు. ఆయన తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై 4,67,847 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిపై 3,91,4753 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మహబూబాబాద్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితపై 3.49 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారుహైదరాబాద్ లోక్సభ స్థానంలో ఎఐఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ 3,38,087 ఓట్ల మెజార్టీతో గెలిచారు. కరీంనగర్ లోక్సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ 2,25,209 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్కుమార్ రెడ్డి 2,22,170 ఓట్ల తేడాతో విజయఢంకా మోగించారు. వరంగల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2,20,339 ఓట్ల తేడాతో రికార్డు విజయం నమోదు చేసుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై దాదాపు 1,72,897 ఓట్ల మెజార్టీ సాధించారు. ఇక పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1,31,364 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నిజామాబాద్ స్థానం నుంచి బరిలోకి దిగిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డిపై 1,09,241 ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. నాగర్కర్నూలులో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ పోతుగంటిపై 94,414 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆదిలాబాద్ లోక్సభ సీటు నుంచి బీజేపీ అభ్యర్థి నగేష్ 90,652 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జహీరాబాద్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ తన సమీప బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్పై 46,188 ఓట్ల తేడాతో గెలుపొందారు. సికింద్రాబాద్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్పై 49,944 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మెదక్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు తన సమీప ప్రత్యర్థిపై 39,139 పైచీలుకు ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. మహబూబ్నగర్లో జరిగిన ఉత్కంఠ పోరులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిపై స్వల్ప ఆధిక్యంతోనే విజయం సాధించారు. రౌండ్ రౌండ్కు ఆధిక్యాలు మారడంతో నెలకొన్న ఉత్కంఠ పోరులో డీకే అరుణ కేవలం 4,500 ఓట్లతో గట్టెక్కారు.

## ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి లోయలో బడిన ఆర్టీసీ బస్

వికారాబాద్: ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనన్ని తప్పించబోయి అదుపు తప్పి లోయలోపడిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ డిపో ఆర్టీసీబస్ తొర్మమిడి నుండి కోటపల్లి వికారాబాద్ వెళుతున్న సమయంలో మండల పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం తప్పించ బోయి కల్వర్టు మీదుగా లోయలో బోల్తా పడింది బస్సు లో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం వాటిళ్ళలేదుకానీ ఎదురాగా వచ్చిన ద్విచక్ర వాహన దారుడు కొనింటి అంజయ్య,(40) తండ్రి లాలయ్య, నివాసం కుక్కింద ధరూర్ మండలం గా గుర్తియ్యడం జరిగిందని ఇతన్ని తలకు దెబ్బతగిలి తీవ్ర రక్త స్రావం కావడంతో సమీపంలోని తాండూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మార్గ మధ్యంలో మృతి చెందారు... మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడాం జరిగిందని పోలీసులు తెలిపారు.

## హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరం

### జోనల్ బిజినెస్ హెడ్ ఉదయ్ శంకర్ ఝా

మంచిర్యాల: హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరమని కేర్ హెల్త్ఇన్సూరెన్స్ ఏపీ తెలంగాణ ఇన్చార్జ్ ఉదయ్ శంకర్ఝ అన్నారు. బుధవారం మంచిర్యాల బొమ్మరిల్లు కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఏజెంట్ మీట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇప్పుడున్న పరిస్థితుల్లోప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్అవసరమని,ప్రతి కుటుంబానికి హెల్త్ ఇన్సూరెన్స్పాలసీ అందేలా చూడాలని ఏజెంట్లను కోరారు. ఈ సమావేశంలో రీజినల్ బిజినెస్ హెడ్ శేఖర్ సీనియర్ ఏరియా హెడ్ సురేష్ ఉద్యోగులు విజయ్ జాల సతీష్ ఐలయ్య దేవకుమార్ సుజిత్ జాబ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తన చివరి అంతర్జాతీయ గేమ్‌పై ఆసక్తి రేపుతున్న సునీల్ చెత్రీ..



కువైట్‌తో 2026 ప్రపంచకప్ క్వాలిఫయర్ గేమ్ కు ముందు భారత ఫుట్‌బాల్ ఆటగాడు సునీల్ ఛెత్రీ తన చివరి ఆట అని గుర్తుంచుకోవడం కంటే.. మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం అని పేర్కొన్నాడు.జూన్ 6 న గురువారం నాడు జరిగే మ్యాచ్ లో విజయం సాధిస్తే., 2026 ప్రపంచ కప్ క్వాలిఫైయర్‌లో మూడో రౌండ్‌లో దాదాపుగా చోటు దక్కించుకుంటారు. ఈ టోర్నీకి అమెరికా, కెనడా, మెక్సికో ఆతిథ్యం ఇవ్వనున్నాయి. కువైట్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత తన అంతర్జాతీయ కెరీర్ కు తెర గీస్తానని చెత్రీ గత నెలలో తెలిపిన విషయం తెలిసిందే. రెండో రౌండ్ మ్యాచ్ సందర్భంగా ఛెత్రీ మాట్లాడుతూ.. "ఇది నా గురించి., నా చివరి మ్యాచ్ గురించి కాదు. నేను దానిని పదే పదే ప్రస్తావించాలనుకోలేదు. మేము నిజంగా ఈ గేమ్ ను గెలవాలనుకుంటున్నామని.. కాకపోతే అది అంత సులభం కాదని చెబుతూ, కానీ మేము సిద్ధంగా ఉన్నామంటూ.. మాకు అద్భుతమైన మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. " భారత్ రేపు గెలిస్తే దాదాపుగా రౌండ్ 3కి అర్హత సాధిస్తాం. స్వదేశంలో, బయట ఐదు అగ్రశ్రేణి ఆటలను నేను జట్టు ఎక్కడికి వెళ్లినా అక్కడ చక్కని సూట్లు ధరించి మ్యాచ్ చూడబోతున్నానని., ప్రతిరోజు నేను అబ్బాయిలతో మాట్లాడతాను, నేను వారితో దీని గురించి చెబుతూ ఉంటానని తెలిపాడు. తన పదవీ విరమణ గురించి తిరిగి ఆలోచిస్తూ., తన పదవీ విరమణను వెనక్కి తీసుకునే ఉద్దేశం తనకు లేదని చెత్రీ పేర్కొన్నాడు. "లేదు సార్, సూట్‌లు వేసుకుని అబ్బాయిలు ఆడుకోవడం చూడ్డానికి వెళ్తున్నాను. దాని గురించి చాలా ఆలోచించాను. ఈ 19 ఏళ్లలో నేను చాలా అద్భుతంగా ప్రయాణించాను. జట్టు ఎక్కడికి వెళ్లినా అభిమానిగా వెళ్లి జట్టుకు మద్దతు ఇస్తాను " అని ఆయన తన సందేశాన్ని ముగించారు.

# ఐపీఎల్ ఫామ్‌ను కొనసాగించిన రుతురాజ్.. మెరుపు ఇన్నింగ్స్‌తో విజృంభణ



యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ ఐపీఎల్ 2024 ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. తాజాగా జరుగుతున్న మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగాడు.

ఈ లీగ్‌లో పూణేరీ బప్పాకు సారథ్యం వహిస్తున్న రుతు.. నిన్న (జూన్ 4) కొల్హాపూర్ టస్కర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో? అజేయ అర్ధశతకం (35 బంతుల్లో 61 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 4 సిక్సర్లు) బాదాడు.

ఫలితంగా పూణేరీ బప్పా 22 పరుగుల తేడాతో విజయం సాధించి, సీజన్ తొలి విజయాన్ని సొంతం చేసుకుంది. రుతు ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనూ పర్వాలేదనిపించాడు. ఈగల్ నాసిక్ టైటాన్స్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో 21 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్ సాయంతో 38 పరుగులు చేశాడు.

2024 ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన రుతు.. మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లోనూ తన జట్టుకు (పూణేరీ బప్పా) నాయకత్వం వహిస్తున్నాడు. అయితే రుతు ఐపీఎల్‌లోలా ఎంపీఎల్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగడం లేదు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ అతను మిడిలార్డర్‌లో బరిలోకి దిగాడు. మ్యాచ్ విషయానికోస్తే.. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పూణేరీ బప్పా 7 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. పూణేరీ ఇన్నింగ్స్‌లో రుతురాజ్ మినహా ఎవరూ రాణించలేదు.

శుభమ్ తైస్వాల్ (10), సూరజ్ షిండే (24), రాహుల్ దేశాయ్ (19) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. కొల్హాపూర్ టస్కర్స్ బౌలర్లలో నిహాల్ తుసామద్ 3 వికెట్లు పడగొట్టగా.. శ్రేయస్ చవాన్ 2, యశ్ కలాద్కర్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.

అనంతరం 144 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టస్కర్స్ 14 ఓవర్లు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 121 పరుగులు మాత్రమే చేయగలిగింది. పూణేరీ బౌలర్లు పియుశ్ సాల్వీ పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు 2 వికెట్లు పడగొట్టారు. హర్ష్ సాంగ్వి (38), అంకిత్ పోర్వాల్ (28), అంకిత్ బావ్నే (21) ఓ మోస్తరు పరుగులు చేసినా టస్కర్స్‌కు ఓటమి తప్పలేదు.

కాగా, కొద్ది రోజుల కిందట ముగిసిన ఐపీఎల్ 2024లో రుతురాజ్ సెకెండ్ లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో అతను 14 మ్యాచ్‌ల్లో సెంచరీ, నాలుగు అర్ధసెంచరీల సాయంతో 583 పరుగులు చేశాడు. 15 మ్యాచ్‌ల్లో సెంచరీ, 5 అర్ధసెంచరీల సాయంతో 741 పరుగులు చేసిన ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లి సీజన్ లీడింగ్ రన్‌స్కోరర్‌గా నిలిచి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు.

# రవీంద్ర జడేజా పై తీవ్ర ఆరోపణలు చేసిన ఆకాశ్ చోప్రా..



టీమిండియా జట్టులో ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ఫినిషర్ కాదని, దానిని టీమ్ మేనేజ్మెంట్ అంగీకరించడం లేదని భారత మాజీ బ్యాటర్, ప్రఖ్యాత వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా బుధవారం తెలిపారు.

న్యూయార్క్‌లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టు ఆందోళనల గురించి మాట్లాడుతూ, ఆకాష్ చోప్రా రవీంద్ర జడేజాను ఫినిషర్ పాత్రకు పరిగణించాలనే ఆలోచనను ఆలోచింప చేసేలా చేసాడు.

టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాష్ చోప్రా జూన్ 6, బుధవారం ఐర్లాండ్‌తో జరిగే %u%20 ప్రపంచ కప్ 2024 మ్యాచ్ ముందు ఇలా కీలక వ్యాఖ్యలు చేసాడు. న్యూయార్క్ లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ కు ముందు భారత క్రికెట్ జట్టు ఆందోళనల గురించి మాట్లాడుతూ., ఆకాష్ చోప్రా రవీంద్ర జడేజాను ఫినిషర్ పాత్రకు పరిగణించాలనే ఆలోచనను విస్మరించాడు. ఇక జియో సినిమా కార్యక్రమంలో భాగంగా.. రవీంద్ర జడేజా మంచి ఫినిషర్ కాదు. కానీ అతని అవసరం గ్రహించమని ఆయన పేర్కొన్నాడు. కానీ., అతను మంచి ఫామ్ లో లేడని.., అతను మంచి ఫినిషర్ కాదని., ఆ సమస్య అనే వాస్తవాన్ని కూడా మేము అంగీకరించలేదని ఆకాష్ చోప్రా అన్నారు. ఇక శివమ్ దూబే బ్యాటింగ్ ఫామ్‌పై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఎల్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) కోసం కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌ల నేపథ్యంలో హార్డ్ హిటింగ్ బ్యాటర్ జట్టులో ఎంపికయ్యాడు. అయితే, జట్టులో ఎంపికైన వెంటనే అతని ప్రదర్శన తగ్గింది. జూన్ 1న న్యూయార్క్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారతదేశం యొక్క ఏకైక వార్మప్ గేమ్‌లో అతను 16 బంతుల్లో 14 పరుగులకే అవుట్ అయ్యాడు. టీ 20 ప్రపంచ కప్ 2024లో టీమిండియా ఫీల్డింగ్ కూడా సమస్యాత్మకంగా ఉంటుందని చోప్రా అంచనా వేస్తున్నాడు.

# రోహిత్, బాబర్ కాదు.. అతడే వరల్డ్‌కప్ టాప్ రన్ స్కోరర్: స్మిత్



టీ20 వరల్డ్‌కప్–2024లో సత్తా చాటేందుకు టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2024లో కనబరిచిన జోరునే ఈ పొట్టి ప్రపంచకప్‌లోనూ కొనసాగించాలని కోహ్లి ఉవ్విళ్లూరుతున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో 15 మ్యాచ్‌లు ఆడిన కింగ్ కోహ్లి.. 741 పరుగులతో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఈ మెగా ఈవెంట్‌లో భారత్ తమ తొలి మ్యాచ్‌లో బుధవారం న్యూయర్క్ వేదికగా ఐర్లాండ్‌తో తలపడనుంది.

తొలిపోరు కోసం రోహిత్ సేన అన్ని విధాల సిద్దమైంది. ఇక మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లిపై ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఈ టోర్నీలో కోహ్లి టాప్ రన్ స్కోరర్‌గా నిలుస్తాడని స్మిత్ జోస్యం చెప్పాడు. "ఈ మెగా ఈవెంట్‌లో లీడింగ్ రన్ స్కోరర్‌గా విరాట్ కోహ్లి నిలుస్తాడని నేను భావిస్తున్నాడు. అతడు ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అమెరికాకు వచ్చాడు. విరాట్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఆ జోరును ఇక్కడ కూడా కొనసాగిస్తాడని నేను ఆశిస్తున్నానని" ఐసీసీ షేర్ చేసిన వీడియోలో స్మిత్ పేర్కొన్నాడు.

మరోవైపు దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ ఈ ఏడాది పొట్టి ప్రపంచకప్ టాప్ రన్‌స్కోరర్‌గా ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ లేదా విరాట్ కోహ్లి నిలుస్తాడని అంచనా వేశాడు.

# బోపన్నకు జోడీగా బాలాజీ



న్యూఢిల్లీ: భారత టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న పారిస్ ఒలింపిక్స్‌లో తనతో కలిసి ఆడబోయే సహచర ఆటగాడిగా శ్రీరామ్ బాలాజీని ఎంచుకున్నాడు. ఈ మేరకు అతడు ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్ (ఐటా)కు మెయిల్ చేసినట్టు మంగళవారం వెల్లడించగా ఐటా సైతం దీనిని ధృవీకరించింది. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్న బాలాజీ.. మూడు రోజుల క్రితమే ఫ్రెంచ్ ఓపెన్ ప్రీక్వార్టర్స్‌లో మెక్సికన్ ఆటగాడు రేయెస్–వరెలతో కలిసి బోపన్న – ఎబ్డెన్ జోడీకి గట్టి పోటీనిచ్చాడు. బోపన్నకు సహచరుడిగా యూకీ బాంబ్రీ సైతం పోటీలో నిలిచినా అతడు మాత్రం బాలాజీ వైపునకే మొగ్గుచూపాడు.

# పసికూనతో పోరు

## – నేడు భారత్, ఐర్లాండ్ మ్యాచ్
## – బ్యాటింగ్ లైనప్ కూర్పుపై ఆసక్తి
## – రాత్రి 8 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



ఐసీసీ టీ20 ప్రపంచకప్ తొలి చాంపియన్ టీమ్ ఇండియా.. 2024 ప్రపంచకప్ టైటిల్ వేటను నేడు మొదలెట్టనుంది. గ్రూప్–ఏలో పసికూన ఐర్లాండ్‌తో భారత్ నేడు తలపడనుంది. న్యూయార్క్ నయా స్టేడియంలో మెత్తని మైదానం, వాతావరణ పరిస్థితులే రోహిత్ సేనకు సవాల్‌గా నిలువనున్నాయి!. పసికూనతో మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకునే పరిస్థితి లేదు. భారత బ్యాటింగ్ లైనప్ కూర్పుపై ఆసక్తి నెలకొంది. భారత్, ఐర్లాండ్ పోరు నేడు.

న్యూయార్క్: న్యూయార్క్ కొత్త స్టేడియం పిచ్, అవుట్‌ఫీల్డ్‌పై విమర్శలు రేగుతున్న వేళ టీమ్ ఇండియా టీ20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌కు రంగం సిద్ధం చేసుకుంది. మెత్తని పిచ్‌తో క్రికెటర్లు కండరాల గాయానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని టీమ్ ఇండియా చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ క్రికెటర్లు సైతం న్యూయార్క్ మైదానం నాణ్యతపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ స్టేడియంలోనే గ్రూప్ దశలో ఏకంగా మూడు మ్యాచులు ఆడనున్న టీమ్ ఇండియాకు ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడటం అసలు సవాల్‌గా నిలవనుంది. బంగ్లాదేశ్‌తో వార్మప్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షో చూపించిన భారత్.. నేడు ఐర్లాండ్‌పై ఏకపక్ష విజయంపై కన్నేసింది.

### యశస్వికి చోటు దక్కేనా?

భారత బ్యాటింగ్ లైనప్ కూర్పుపై ఆసక్తి కనిపిస్తుంది. యువ బ్యాటర్, విధ్వంసకారుడు యశస్వి జైస్వాల్‌కు అవకాశం ఇస్తారా? లేదా అనేది తేలాల్సి ఉంది. ఐపీఎల్ ముందు వరకు ఓపెనర్‌గా బెర్త్ ఖాయం చేసుకున్న జైస్వాల్‌కు విరాట్ కోహ్లి నుంచి చెక్ ఎదురైంది. శుభ్‌మన్ గిల్‌ను కాదని ఓపెనర్‌గా జట్టులోకి వచ్చిన యశస్వి జైస్వాల్.. ఇప్పుడు బెంచ్‌కు పరిమితం అవుతాడా? నం.3 బ్యాటర్‌గా జైస్వాల్‌ను వాడుకునే ఆలోచన ఉందా? అనేది ఆసక్తికరం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్‌లకు తోడు హార్దిక్ పాండ్య మంచి ఫామ్‌లో ఉన్నారు. వార్మప్ మ్యాచ్ ప్రదర్శనతో నిరాశపరిచిన సంజు శాంసన్ తుది జట్టులో నిలిచేది అనుమానమే. శివం దూబె సైతం రేసులో నిలిచినా బెంచ్‌కు పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. బుమ్రాకు తోడుగా అర్షదీప్, సిరాజ్‌లలో ఎవరు ఉంటారో చూడాలి. స్పిన్నర్లలో కుల్దీప్, చాహల్ ఇద్దరు ఆడతారా, ఒకరికే అవకాశం ఇస్తారా అనేది తేలాల్సి ఉంది.

### కూనతో జాగ్రత్త

ఐర్లాండ్ పసికూన జట్టే. కానీ ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఎవరినీ తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. గతంలో చిన్న జట్ల చేతిలో దెబ్బతిన్న అనుభవాలను భారత్ మరచిపోలేదు. అగ్రజట్టు భారత్‌కు గట్టి పోటీ ఇవ్వాలనే తహతహ ఐర్లాండ్‌లోనూ కనిపిస్తుంది. బ్యాటర్లలో ఆండీ బాల్‌బిర్నె, లార్కన్ టక్కర్.. బౌలర్లలో మార్క్ ఎడెర్, క్రెయిగ్ యంగ్‌లు ఐర్లాండ్‌కు కీలకం కానున్నారు.

# సింధు తొలి రౌండ్‌లోనే.. డబుల్స్ జోడీ ఇంటికే

భారత ఏస్ షట్లర్ పీవీ సింధుమరోసారి నిరాశపరిచింది. మలేషియా ఓపెన్ లో రన్నరప్‌గా నిలిచిన ఈ ఒలింపిక్ విజేత అనూహ్యంగా ఇండోనేషియా ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓటమి పాలైంది.

చైనీస్ తైపీ క్రీడాకారిణి సూ వెన్ చీ శక్తి ముందు సింధు నిలువలేకపోయింది. తొలి సెట్ కోల్పోయాక.. పుంజుకొని రెండో సెట్ గెలిచిన భారత షట్లర్ నిర్ణయాత్మక మూడో సెట్‌లో తేలిపోయింది. మొత్తంగా 15–21, 21–15, 14–21తో చిత్తుగా ఓడి ఇంటిదారి పట్టింది. ఇక మహిళల డబుల్స్‌లోనూ భారత జోడి కథ ముగిసింది. రుతపర్ణ, శ్వేతపర్ణ పండా ద్వయాన్ని కొరియా జంట 12–21, 9–21 భారీ తేడాతో మట్టికరిపించింది. దాంతో, బీడబ్ల్యూఎఫ్ సూపర్ 1000 టోర్నమెంట్‌లో భారత డబుల్స్ జోడీ ప్రస్థానం ముగిసింది.

# వరల్డ్ కప్ కోసం అమెరికా వెళ్లిన పాక్ ప్లేయర్ల చిల్లర పనులు! పరువు తీసుకున్నారుగా!



టీ20 వరల్డ్ కప్ 2024 కోసం అమెరికా వెళ్లిన పాకిస్థాన్ క్రికెటర్లు చిల్లరు పనులు చేస్తూ పరువు తీసుకుంటున్నారు. వరల్డ్ కప్‌లో తమ తొలి మ్యాచ్ ఆడకుండానే ఒక వివాదంలో చిక్కుకుంది పాకిస్థాన్ జట్టు. అమెరికాలో ప్రైవేట్ పార్టీలు నిర్వహిస్తూ.. పాకిస్థాన్ క్రికెట్ అభిమానుల నుంచి డబ్బులు దండుకుంటున్నారే విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఈ విషయంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై దుమ్మెత్తి పోశారు. అసలు ఇలాంటి పనులు ఎవరైనా చేస్తారా? అంటూ మండిపడ్డారు. ఇంతకీ పాక్ క్రికెటర్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఏం చేసిందో ఇప్పుడు చూద్దాం.. అమెరికా, వెస్టిండీస్ వేదికగా టీ20 వరల్డ్ కప్ 2024 ప్రారంభమైన విషయం తెలిసిందే. కొన్ని మ్యాచ్‌లు వెస్టిండీస్‌లో, కొన్ని మ్యాచ్‌లు అమెరికాలో జరుగుతున్నాయి. ఈ వరల్డ్ కప్ కోసం ఇంగ్లండ్ నుంచి అమెరికా వచ్చింది పాకిస్థాన్ టీమ్. వరల్డ్ కప్ కంటే ముందు ఇంగ్లండ్‌తో నాలుగు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడిన పాక్.. 0–2తో ఓడిపోయి.. వరల్డ్ కప్ కోసం అమెరికా గడ్డపై అడుగుపెట్టింది. అయితే.. పాక్ తమ తొలి మ్యాచ్‌ను జూన్ 6న అమెరికాతో ఆడనుంది. అయితే.. ఈ లోపు అమెరికాలోని పాకిస్థాన్ క్రికెట్ అభిమానులతో పాక్ క్రికెట్ టీమ్‌కు ప్రైవేట్ డిన్నర్ పార్టీలు ప్లాన్ చేసింది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.

అయితే.. ఈ డిన్నర్‌కు హాజరు కావాలంటే పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు 25 అమెరికా డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అభిమానులు నుంచి ఇలా డబ్బులు వసూలు చేసి.. ప్రైవేట్ డిన్నర్లు ఏర్పాటు చేయడం ఏంటంటూ.. లతీఫ్ ప్రశ్నిస్తున్నారు. క్రికెటర్లను 25 డాలర్ల కోసం అమ్మకానికి పెడతారా? అంటూ మండిపడుతున్నారు. డిన్నర్ పార్టీలు నిర్వహించాలనుకుంటే.. అధికారికంగా ఏర్పాటు చేయాలని, ఇలా అభిమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ ప్రైవేట్ పార్టీలు నిర్వహించడం అవమానకరం అని అన్నారు. ఈ సంస్కృతికి పాక్ క్రికెటర్లు బాగా అలవాటు పడ్డారని, ఏ కార్యక్రమానికి పిలిచినా.. ఎంత డబ్బు ఇస్తారని అడుగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరి ఈ విషయంలో మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# 'ప్లీజ్.. మీరే కోచ్‌గా ఉండండి'.. రోహిత్ విన్నపం ఫలించేనా..?

టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్‌కు వేళైంది. మెగా టోర్నీలో రోహిత్ శర్మ బృందం ఐర్లాండ్ తో బుధవారం రాత్రి 8 గంటలకు తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశంలో కెప్టెన్ రోహిత్ హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ గురించి ఆసక్తికర విషయం వెల్లడించాడు. ద్రవిడ్ ఒక రోల్ మోడల్ అని, ఆయనను మరికొన్ని రోజులు కోచ్‌గా కొనసాగాలని కోరానని, అతడిని ఒప్పించేందుకు ప్రయత్నించానని హిట్‌మ్యాన్ తెలిపాడు.

అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్‌తో ద్రవిడ్ కోచ్ పదవి ముగుస్తుంది. ఇప్పటికే భారత క్రికెట్ బోర్డు కొత్త కోచ్ కోసం దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే. పైగా ప్రధాన కోచ్‌గా గౌతం గంభీర్ నియామకం దాదాపు పూర్తి అయిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రోహిత్.. ద్రవిడ్‌కు మద్దతుగా నిలవడం గమనార్హం. కానీ, ద్రవిడ్ మరోసారి తన కాంట్రాక్ట్‌ను పొడిగించుకునే ఉద్దేశంలో లేదని తెలుస్తోంది. మరోవైపు జూన్ 26 లోపు కొత్త కోచ్ పేరు వెల్లడించేందుకు బీసీసీఐ సిద్ధంగా ఉంది. రవి శాస్త్రి వారసుడిగా మిస్టర్ డిపెండబుల్.. ది వాల్.. ఈ పేర్లు చెవినపడగానే ఎవరికైనా రాహుల్ ద్రవిడ్ గుర్తుకొస్తాడు. తన జిడ్డు, సొగసరి ఆటతో టీమిండియా చిరస్మరణీయ విజయాల్లో భాగమైన అతడు.. రవి శాస్త్రి వారసుడిగా టీమిండియా హెడ్‌కోచ్ అయ్యాడు. సౌమ్యుడు, శాంత స్వభావి అయిన ద్రవిడ్ తన మార్క్ నిర్ణయాలతో అనతికాలంలోనే జట్టుపై తన ముద్ర వేశాడు. రొటేషన్ పద్ధతిని తీసుకొచ్చి.. కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్.. వంటి వాళ్లకు అవకాశాలు కల్పించాడు.



ద్రవిడ్ శిక్షణలో భారత జట్టు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ చేరింది. ఆ ఆర్వాత ఆసియా కప్‌లో చాంపియన్‌గా నిలిచింది. ఇక సొంత గడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో 10 విజయాలతో ప్రత్యర్థులను రోహిత్ సేన వణికిచింది. అయితే.. కీలకమైన టైటిల్ పోరులో తడబడి మరోసారి ఆస్ట్రేలియాకు ఐసీసీ ట్రోఫీని సమర్పించుకుంది. దాంతో, తన ఆధ్వర్యంలో భారత్‌కు ఐసీసీ ట్రోఫీ అందించాలని ద్రవిడ్ పట్టుదలతో ఉన్నాడు. అంతేకాదు కోచ్‌గా అతడికి ఇదే చివరి టోర్నీ. సో.. వరల్డ్ కప్ ట్రోఫీని ద్రవిడ్‌తో పాటు సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లీలకు కానుకగా ఇవ్వాలని భారత బృందం భావిస్తోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**